PDF Compressor Free Version


Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 30.08.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 13 పేజీలు : 12, వెల : ₹ 4




ISO 9001-2008
Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
CARE SUPER SPECIALITY DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees


# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com





## దేశంలో...
# ప్రైవేట్ పాలన

జవహర్‌లాల్ నెహ్రూ ఒక ధనవంతుడు దేశానికి ప్రధాని కావచ్చుని నిరూపించాడు.
లాల్ బహదూర్‌శాస్త్రి ఒక నిరుపేద ఈ దేశానికి ప్రధాని కాగలడని చాటిచెప్పాడు.
మొరార్జీ దేశాయ్ ఒక వృద్ధుడు ఈ దేశానికి ప్రధాని కావచ్చునని సంకేతమిచ్చాడు.
ఇందిరాగాంధీ ఒక మహిళ ఈ దేశానికి ప్రధాని కాగలదని నిరూపించింది.
రాజీవ్‌గాంధీ ఒక యువకుడు ఈ దేశానికి ప్రధాని కాగలడని తేల్చాడు.
పి.వి.నరసింహారావు ఒక మంచి వ్యూహ కర్త ఈ దేశ ప్రధాని కావచ్చుని చెప్పాడు.
వాజ్‌పేయి ఒక బ్రహ్మచారి దేశానికి ప్రధాని కాగలడని రుజువు చేసాడు.
దేవేగౌడ ఈ దేశానికి ఎలాంటి వారైనా ప్రధాని కాగలడని చాటాడు.
మరి **మన్మోహన్‌సింగ్...** ఈ దేశానికి ప్రధానమంత్రే అవసరం లేదని నిరూపించాడు.

దేశాన్ని ఎవరు పరిపాలిస్తున్నారు? ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారు? 120కోట్ల మంది భారతీయులకు అంతుచిక్కని ప్రశ్న ఇది. దేశాన్ని పరిపాలించాల్సింది ప్రధాన మంత్రి... చట్టాలు చేయాల్సింది, నిర్ణయాలు తీసుకోవాల్సింది ఆయన. మరి ఈరోజు అత్యంత సున్నితమైన, కీలకనిర్ణయాలు తీసుకుంటున్నదెవరు? (మిగతా 10వ పేజీలో)

- ఆందోళనలో ఆంధ్రులు
- రూపం కోల్పోతున్న రూపాయి
- నాడు హీరో అనిపించుకున్నాడు నేడు "నీరో"ని మరపిస్తున్నాడు

## కొత్తపార్టీల వైపు...
### కాంగ్రెస్‌ను నమ్ముకుంటే డిపాజిట్లు గల్లంతే...
# కాంగీనేతల చూపు

**ఒక నదిలో పదిమంది బోటులో ప్రయాణిస్తున్నారు. హఠాత్తుగా బరువు ఎక్కువై బోటు మునిగిపోయే పరిస్థితి వచ్చింది. అప్పుడు బోటులో నుండి ఓ 5మందిని తోసేస్తే మిగిలిన 5మందిని ప్రాణాలతో కాపాడుకోవచ్చని కెప్టెన్ అనుకున్నాడు. అనుకున్నదే తడవు అందులో 5మందిని నీళ్లలోకి తోసేసాడు. ఇలా ఉమ్మడిగా ప్రయాణిస్తున్న బోటులో నుండి నదిలోకి తోసివేయబడ్డవాళ్లే సీమాంధ్ర కాంగ్రెస్ నాయకులు.**

రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి మునిగిపోయే నావలాంటిది. దీనిని పూర్తిగా మునిగిపోకుండా చూసుకోవడానికి కాంగ్రెస్ అధిష్ఠానం చేసిన చిట్టచివరి ప్రయత్నమే రాష్ట్ర విభజన. ఈ ప్రయత్నంలో కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ కాంగ్రెస్ నాయకులను కొంతవరకు కాపాడగలిగింది. సీమాంధ్ర కాంగ్రెస్ నేతలను మాత్రం గ్రామదేవతలకు బలిచ్చే పొట్టేళ్ల మాదిరిగా మార్చింది. సీమాంధ్రలోని 13జిల్లాల్లో కాంగ్రెస్‌కు ఇక ఘోరీ కట్టేసుకోవచ్చు. జననం, మరణం తేదీలను కూడా చెక్కించవచ్చు. సీమాంధ్రలో కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీ చేయాలంటేనే నాయకులు భయపడతారు. పోటీచేసినా డిపాజిట్లు రావు. ఇది ఆ పార్టీ నాయకులే అంగీకరిస్తున్న నగ్నసత్యం. ఆ భయంతోనే కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి ఎలాగూ సీన్‌లేదు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా పేరుంది. ఉదాహరణకు ఆనం రామనారాయణరెడ్డినే తీసుకుంటే ఆత్మకూరును ఎంతో అభివృద్ధి చేసారు. (మిగతా 10వ పేజీలో)



## జైలులోనూ...
# జనం కోసమే!
### అభిమానసంద్రంగా మారుతున్న చంచల్‌గూడ

**ఒకే ఒక్కడు... వై.యస్.రాజశేఖరరెడ్డి అనే వ్యక్తి లేకపోవడం మూలంగా ఆంధ్రప్రదేశ్ ఎలా విచ్ఛిన్నమైందో చూస్తున్నాం. వై.యస్. వుండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటూ స్వయంగా ప్రధానే విచారం వెలిబుచ్చే పరిస్థితి వచ్చిందంటే వై.యస్. లేని లోటేమిటో ఇట్టే అర్థమవుతుంది. వై.యస్. దివంగతులయ్యాక ఆయన తనయుడు వై.యస్. జగన్మోహన్‌రెడ్డికి సారథ్యబాధ్యతలు అప్పగించి వున్నా ఈ పరిస్థితి వచ్చేది కాదేమో!**

వై.యస్. సమైక్యరాష్ట్రం కోసం పాటుపడ్డాడు. ఇప్పుడు జైలులో వున్నా జగన్ కూడా ఇరుప్రాంతాలకు సమన్యాయం కోసమే దీక్ష చేపట్టాడు. వై.యస్. మరణించాక జగన్ దాదాపు ఎక్కువకాలం జనంతోనే వున్నాడు. జనంతో కలిసే నడిచాడు. ప్రతిజిల్లాలో ఓదార్పు యాత్రలు నిర్వహిస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నాడు. జగన్ జైలుకెళ్లి ఏడాదిదాటింది. రాష్ట్రంలో పరిస్థితులు, ప్రజాసమస్యలపై ఆయన ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నారు.

తాజాగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఆయన తీవ్రంగా (మిగతా 10వ పేజీలో)




అన్నా..
తెలుగు వారి గుండెల్లో
అమరశేఖరులు మీరు...
తెలుగుజాతి వున్నంతవరకు
చెరిగిపోదు మీ పేరు.
మీ స్మృతిలో...

వై.యస్.సేవాసమితి
నెల్లూరు.

సెప్టెంబర్ 2, 2013
మహానేత నాలుగవ వర్ధంతి

PDF Compressor Free Version



## ముందుకు కదులుతున్న..
# దుగరాజపట్నం నౌక



జిల్లాను పూరిస్తున్న రెండో నౌకాశ్రయం విషయంలో కదలిక మొదలైన సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన అతిపెద్ద రెండో ఓడరేవును వాకాడు మండలం దుగరాజపట్నం వద్ద మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే భూసేకరణ వివరాలు కూడా పూర్తి చేసారు. ఇక్కడ ఓడరేవు నిర్మాణం సాధ్యాసాధ్యాలపై రైట్స్ లిమిటెడ్ అనే సంస్థ అధ్యయనం చేస్తుంది. ఈ సంస్థ 9నెలల్లో నివేదిక ఇస్తుందని, ఆ నివేదికను బట్టి పోర్టు నిర్మాణం వుంటుందని మొన్న లోకసభలో షిప్పింగ్ మంత్రి జి.కె.వాసన్ వెల్లడించడం విశేషం.



# పార్టీలదో మాట నేతలది వేరే బాట

రాష్ట్రం గందరగోళంగా వుంది. రాజకీయం అంతకంటే గందరగోళంగా వుంది. జిల్లాలోనూ రాజకీయ పరిస్థితులు అంతే అవతారంగా వున్నాయి. పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు మాట్లాడే మాటలకి జిల్లాలో అదే పార్టీల నాయకులు చేసే చేష్టలకి పొంతన లేకుండా పోతుంది. దీంతో ప్రజలకే నాయకులు చెప్పే మాటలపై నమ్మకం లేకుండా పోతుంది.

తెలంగాణ ఏర్పాటుకు కాంగ్రెస్ అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. అయితే జిల్లాలో కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు తప్పితే మిగతా కాంగ్రెస్ నాయకులంతా తెలంగాణ ప్రకటనపై కస్సుమంటున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డిలు కూడా తమ పదవులకు రాజీనామాలు చేయడం జరిగింది. మిగతా కాంగ్రెస్ నేతలంతా కూడా సమైక్యఉద్యమంలో పాల్గొంటున్నారు.

తెలంగాణకు అనుకూలంగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు లేఖ ఇచ్చారు. ఆయన లేఖ వల్లే తెలంగాణ ఇచ్చామని కాంగ్రెస్ అంటుంది. చంద్రబాబు కూడా ఇంకా రెండుకళ్ల సిద్ధాంతాన్ని వదల్లేదు. జిల్లాలోని ఆ పార్టీ నాయకులు మాత్రం సమైక్యాంధ్రకే పోరాడుతున్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బీద మస్తాన్‌రావు, కురుగొండ్ల రామకృష్ణ, బల్లి దుర్గాప్రసాద్, పరసా రత్నంలు తమ పదవులకు రాజీనామా చేసారు. కురుగొండ్ల రామకృష్ణ అయితే నిరాహారదీక్షకే దిగారు. జిల్లాలో పార్టీ నేతలంతా సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొంటున్నారు.

తెలంగాణ ప్రకటన పచ్చాక వైయస్సార్‌సిపి సమన్యాయం స్టాండ్ తీసుకుంది. జిల్లాలోని ఆ పార్టీ నేతలంతా సమైక్యాంధ్ర కోసం పోరాడుతున్నారు. ఆ పార్టీకి చెందిన ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు రాజీనామాలు చేసారు.

మొత్తానికి రాజకీయపార్టీల నాయకత్వాలు ఒక రూట్లో, జిల్లా నాయకులు మరో దారిలో పయనిస్తుండడం విశేషం.



# ఎన్నికలు ఎండమావే!

పంచాయితీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా వూపగానే ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలేనని నాయకులు తెగ సంబరపడ్డారు. పంచాయితీ ఎన్నికలు కాగానే మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని, తమ రాజకీయ నిరుద్యోగ కొరత తీరబోతుందని చాలామంది నాయకులు ఆశించారు. కాని తీరాచూస్తే సీన్ రివర్సయ్యింది. పంచాయితీ ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే తెలంగాణ ప్రకటన వెలువడింది. అప్పటి నుండే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇక ఎన్నికల గురించి ఆలోచనే ఎవరికీ లేకుండాపోయింది. మామూలుగా అనుకున్నదాని ప్రకారమైతే మున్సిపల్ ఎన్నికలకు ఇప్పటికే నోటిఫికేషన్ రావాలి. సెప్టెంబర్ రెండవ వారంలోగా ఎన్నికలను పూర్తిచేయాలి. ఈ ఉద్దేశ్యంతో మున్సిపల్ ఓటర్ల జాబితాలను, వార్డులు, డివిజన్‌ల కసరత్తును పూర్తి చేసారు. ఇక మేయర్. చైర్మెన్‌ల రిజర్వేషన్ వివరాలే వెల్లడికావాల్సివుంది. జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్, గూడూరు, కావలి, వెంకటగిరి, సూళ్లూరుపేట, ఆత్మకూరు మున్సిపాల్టీలకు, నాయుడుపేట నగర పంచాయితీకి ఎన్నికలు నిర్వహించాల్సివుంది. ఈ కార్పొరేషన్, మున్సిపాల్టీలలో కౌన్సిలర్లు, కార్పొరేటర్ పదవుల కోసం అర్రులు చాస్తున్నారు. ఆయా పార్టీల టిక్కెట్ల కోసం పైరవీలు చేస్తున్నారు. వారి ఆశలన్నీ ఇక బూడిదలో పోసినపన్నీరే!

రెడ్‌శాండిల్
# స్మగ్లింగ్‌పై శాటిలైటు

ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా ఎర్రచందనం అక్రమరవాణా ఆగడం లేదు. ప్రత్యేకించి మన రాష్ట్రంలోనే విరివిగా దొరికే ఎర్ర చందనంకు విదేశాలలో డిమాండ్ ఎక్కువైంది. దీని రేటు కూడా బాగానే పెరిగింది. దీంతో స్మగ్లర్లు తెగిస్తున్నారు. అడవులను చెట్టు అనేది కనిపించకుండా బీడు పెట్టేలా తమ గొడ్డళ్లకు పదును పెట్టి ఎర్రచందనం చెట్లను తెగనరుకుతున్నారు.



అటవీశాఖ సిబ్బంది కంటే స్మగ్లర్ల వద్దే ఆయుధాలు ఎక్కువున్నాయి. స్మగ్లర్ల వద్దే కిరాయి అనుచరులు ఎక్కువగా వుంటున్నారు. అటవీ సిబ్బందికంటే స్మగ్లర్లకే దొంగదారులు ఎక్కువగా తెలుసు. అటవీశాఖ వాళ్లకంటే స్మగ్లర్లకే పలుకుబడి, రాజకీయ పరపతి ఎక్కువగా వుంది. కాబట్టే ఎర్రచందనం యధేచ్ఛగా తరలిపోతుంది.

కేవలం సిబ్బంది వెంటపడడం, ఛేజ్ చేసి పట్టుకోవడంతోనే స్మగ్లింగ్‌ను అరికట్టలేరు. నేర నియంత్రణకు కొన్ని దేశాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకుంటున్నాయి. మన దేశంలో కూడా ఆ విధమైన సాంకేతిక వ్యవస్థ అభివృద్ధికి అటవీశాఖ శ్రీకారం చుట్టింది. అంతరిక్షంలో సంచరించే శాటిలైట్‌ల ద్వారా ఎర్రచందనం అక్రమరవాణాకు చెక్‌పెట్టబోతున్నారు.

రాష్ట్రంలోని అడవుల ఫోటోలను ఈ శాటిలైట్లు తీస్తాయి. హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌కు శాటిలైట్‌తో అనుసంధానం చేస్తారు. ఎక్కడ ఎర్రచందనం లేదా అడవులలో ఇంకేమన్నా అక్రమాలు జరుగుతున్నా వెంటనే అటవీశాఖ ఉన్నతాధికారులకు తెలిసిపోతుంది. ఏరియా పాయింట్‌తో సహా శాటిలైట్ పిక్చర్‌లో తెలిసే అవకాశముండడంతో సిబ్బంది వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని నిందితులను పట్టుకునే అవకాశముంటుంది.

ఈ నిఘా వ్యవస్థ అందుబాటులోకి వస్తే మన జిల్లాలో వెంకటగిరిని మొదలుకొని ఉదయగిరి వరకు వెలుగొండల్లో జరుగుతున్న ఎర్రచందనం అక్రమరవాణాకు చెక్‌పెట్టవచ్చు.



## కష్టాల బస్సుపై...
# బంద్ బండ!



ఏ పార్టీ వారికి కోపం వచ్చినా, ఏ కులంవారికి కష్టమొచ్చినా, ఏ వర్గం వారు ఆందోళన చేసినా తొలిరాయి పడేది ఆర్టీసీ బస్సు అద్దంపైనే! వీరి ఆగ్రహజ్వాలల్లో మాడిబూడిదయ్యేది కూడా ఆర్టీసీ బస్సులే! ఆర్టీసీ అంటేనే ఆందోళనకారులకు అలుసైపోయింది. సామాన్యుడి ప్రయాణ అవసరాలను తీర్చే బస్సు, అదే సామాన్యుల కోపాగ్నికి బలవుతుంది. ఆందోళన సమయాలలో మన బస్సును మనమే తగలబెట్టుకుంటున్నామనే స్పృహ ఎవరికీ వుండడం లేదు.

ఇప్పటికే వివిధ రాజకీయపార్టీల బంద్‌లు, ఆందోళనలతో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయింది. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరొచ్చి సంస్థను లాభాలబాట పట్టిద్దామనుకున్నా సాధ్యం కావడం లేదు. ఆర్టీసీ ఒక నెల ఆదాయంలో నడిచిందంటే రెండునెలలు ఆందోళనలు, బంద్‌లు వచ్చి నష్టాల్లో పయనిస్తుంటుంది. ముఖ్యంగా ఆర్టీసీకి 2009 డిసెంబర్ నుండి కూడా శని పట్టిందనే చెప్పాలి. అప్పుడు తెలంగాణ ఆందోళనల మూలంగా కొన్ని రోజులు బస్సులు ఆగాయి. తెలంగాణ ప్రకటన చేసాక సీమాంధ్రలో చెలరేగిన ఉద్యమంతో సీమాంధ్ర జిల్లాల్లోని ఆర్టీసీ రీజియన్‌లు దారుణంగా నష్టపోయాయి. తిరిగి తెలంగాణ ప్రకటన ఉపసంహరించుకున్నాక అక్కడ రేగిన అల్లర్లతో ఆర్టీసీకే బొక్క పడింది. ఇప్పుడు మళ్లీ రాష్ట్ర విభజన ప్రక్రియ మొదలు పెట్టడంతో సీమాంధ్రలోని 13జిల్లాలలో బస్సులు నిలిచిపోయాయి. అది కూడా ఒకట్రెండురోజులు కాదు... దాదాపు 10రోజులుగా ఆర్టీసీ ఆగిపోవడంతో నష్టం వందల కోట్లలోకి వెళుతుంది.

నెల్లూరుజిల్లాలోని 10డిపోలలో బస్సులు ఆగిపోయాయి. స్వయంగా ఆర్టీసీ కార్మికులే సమ్మె చేస్తుండడంతో బస్సులు నడిచే పరిస్థితి లేకుండా పోయింది. జిల్లాలోని బస్టాండ్‌లన్నీ కూడా బస్సులు లేక వెలవెలబోతున్నాయి.

### ప్రైవేటు... చెప్పిందే రేటు...

ఆర్టీసీ సమ్మె ప్రైవేటు ఆపరేటర్ల పంటపండిస్తుంది. ప్రైవేట్ ట్రావెల్స్, టాక్సీలు, ఆటోలు ప్రయాణీకుల అవసరాలను సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్ చెప్పిందే రేటు అన్నట్లుగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు.


(మిగతా 5వ పేజీలో)

ఉప్పెనలా జనం...

□ కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

# ఉధృతమవుతున్న ఉద్యమం

రోజురోజుకు సమైక్యాంధ్ర వాదం ఉధృతమవుతోంది. నెల్లూరు జిల్లాలో సమైక్యాంధ్ర ఉద్యమం ఉప్పెనలా ఎగిసిపడుతోంది. అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ కార్మికులు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 30రోజులుగా నిరసనలు కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా దీక్షలు, రాస్తారోకోలు, వంటావార్పులు, వినూత్న ప్రదర్శనలు జరిగాయి. నెల్లూరులో మత్స్యశాఖ ఉద్యోగులు, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖలు సంయుక్తంగా ప్రదర్శనలు నిర్వహించారు. ఇరిగేషన్ సిబ్బంది ముత్తుకూరు గేటు సెంటరులో, న్యాయవాదులు జిల్లా కోర్టు సమీపంలో వంటావార్పు కార్యక్రమాలు చేపట్టారు. నక్కలోళ్ల సెంటర్‌లో జిల్లా మేదరసంఘం చేపట్టిన రిలేదీక్షలను మాజీ కార్పొరేటర్ ఆనం జయకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఏనుగు పట్టాభిరామిరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కలెక్టరేట్ ఎదుట రెవెన్యూ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహారదీక్షకు జిల్లా అధికారుల సంఘం సంఘీభావం తెలిపింది. ఆత్మకూరులోని మునిసిపల్ బస్టాండ్‌లో ఆర్టీసీ కార్మికులు రిలే దీక్షలు నిర్వహించారు. వాకాడు మండలంలోని కల్లూరు అడ్డరోడ్డు వద్ద వైయస్సార్‌సిపి మండల కన్వీనర్ ఉదయశేఖరరెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. టిడిపి ఆధ్వర్యంలో తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి శింగంశెట్టి రవిచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం టెంపోలు, బొలెరోలతో ప్రదర్శన నిర్వహించారు. నెల్లూరులోని నర్తకీసెంటర్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేసారు. రంగనాయకులపేటలోని పిఎంఆర్ కార్పొరేషన్ ఉన్నతపాఠశాల విద్యార్థులు డప్పులతో పాటలు పాడుతూ సమైక్యరాష్ట్ర ఆవశ్యకతను వివరించారు. కావలి మునిసిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగులు, పొదుపు మహిళలు ర్యాలీ నిర్వహించారు. విక్రమసింహపురి యూనివర్శిటీ పీజీ సెంటర్ విద్యార్థులు నోటికి నల్లగుడ్డలను కట్టుకుని మౌనప్రదర్శన చేశారు. కోవూరు ఎన్‌జిఓ హోంలో పంచాయితీ కార్యదర్శులు, బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు ఎదుట ఉపాధ్యాయులు చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. వెంకటగిరిలో జేఏసీ ఆధ్వర్యంలో పాతబస్టాండు నుంచి కాశీపేట వరకు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో రిలేదీక్షలు జరిగాయి. బుధవారం నెల్లూరులో టాక్స్‌బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన జరిగింది. జిల్లా వ్యాప్తంగా రిలేదీక్షలు, రాస్తారోకోలు కొనసాగుతున్నాయి.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న విజయడెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి



జగన్‌కు మద్దతుగా రిలేదీక్షలో రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అనుచరులు



మేదరసంఘం రిలేదీక్షలో మాట్లాడుతున్న ఆనం జయకుమార్‌రెడ్డి



నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ వద్ద ఆడిటర్ల నిరసన ప్రదర్శన

కెజికె కల్యాణ మండపంలో

# వైభవంగా శ్రీనివాస కల్యాణం



నెల్లూరు పరిధిలోని ధనలక్ష్మీపురంలో నూతనంగా నిర్మించి ఆగష్టు 22వ తేదీన ప్రారంభమైన కెజికె(కాటంరెడ్డి గోపాలకృష్ణారెడ్డి) కల్యాణ మండపంలో శ్రీ శ్రీనివాస కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాట్లాడుతూ అత్యంత ఆధునికంగా దాదాపు 2వేలమంది ఆహూతులు వీక్షించేవిధంగా విశాలమైన కల్యాణ వేదికను నిర్మించిన కాటంరెడ్డి గోపాలకృష్ణారెడ్డి అభినందనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, ఏజియం భాస్కర్‌రెడ్డి, మాజీఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి, కాటంరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కాటంరెడ్డి వేణుగోపాలరెడ్డి, ఊటుకూరు బ్రహ్మారెడ్డి, ఊటుకూరు శ్రీనివాసులురెడ్డి, డా॥ సత్యనారాయణరెడ్డి, విబిఆర్ ధనలక్ష్మీపురం స్కూలు డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రమహాసభ ఉపన్యాసములు

నెల్లూరులోని రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరంలో సెప్టెంబరు 5, 6, 7తేదీలలో పద్యకళాపరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రమహాసభ ఉపన్యాస సభలు జరుగుతాయని పరిషత్ గౌరవాధ్యక్షులు జె.యస్.రెడ్డి, అధ్యక్షుడు యం.రామచంద్ర ప్రసాద్‌లు తెలిపారు. కర్ణపర్వము ప్రథమ, ద్వితీయ, తృతీయాశ్వాసాలపై టీటీడి హరివంశ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు ఉపన్యసిస్తారు. ప్రతిరోజూ సభాప్రారంభానికి ముందు సుప్రసిద్ధ రంగస్థల కళాకారులచే పద్యపఠనం జరుగుతుందని తెలిపారు. తెలుగు సాహిత్యాభిమానులు, రసజ్ఞులు సభలలో పాల్గొని జయప్రదం చేయమని కోరుతున్నారు.


అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
- సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
- ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.




# నివాళి

మానవత్వానికి నిండైన రూపం
మంచికి, మమతకు నిలువెత్తు సంతకం
అందరినీ ఆత్మీయంగా చూసిన మనసున్న మంచి మనిషి

## శ్రీ సి. దయాకర్‌రెడ్డి

తేది 26.08.13 సోమవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్రాత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ...

అన్న : డా॥ సి.యల్.యన్.రెడ్డి, కావలి
అన్న : డా॥ సి.ఆర్.రెడ్డి, గూడూరు
అక్క : శ్రీమతి సి.అనుసూయమ్మ, మనుబోలు
తమ్ముడు : డా॥ సి.మోహన్‌రెడ్డి, చెన్నై
తమ్ముడు : డా॥ సి.యం.కె.రెడ్డి, చెన్నై

కుమార్తెలు
శ్రీమతి కె.జయమ్మ, బుచ్చిరెడ్డిపాళెం
శ్రీమతి పి.కామమ్మ, చెన్నై

**ఉత్తరక్రియలు:** వారి ఉత్తరక్రియలు సెప్టెంబర్ 5వ తేది గురువారం ఉదయం లోడీకాన్‌స్ట్రీట్, టీ-నగర్, చెన్నైలోని మా స్వగృహమునందు జరుగును.




## ఆర్టీసీ కేం సంబంధం

అసలే ఆర్టీసీ పీకల్లోతు నష్టాల్లో వుంది. రాష్ట్ర విభజన వల్ల ఆర్టీసీ ఉద్యోగులకు వచ్చిన నష్టమేంటి? ఎవరి డిపోలు, ఎవరి బస్సులు వారివే! ఆర్టీసీ బస్సులు నడవక ప్రయాణీకులు నరకయాతన పడుతున్నారు. ఆర్టీసీ సిబ్బంది సమ్మె మానుకుని విధుల్లోచేరి ప్రజల ఇబ్బందులు తీర్చాలి.

జంగం కృష్ణమూర్తి,
నెల్లూరు.

## ఆమె విదేశీయురాలే!

ఎంతైనా విదేశీయులు విదేశీయులే... ఇక్కడి ప్రజలు ఎటుపోతే వాళ్లకేమీ...? ఈ దేశంలో పరిస్థితులు, ప్రజల మనోభావాలు తెలియవు కాబట్టే సోనియాగాంధీ విభజన చిచ్చు రగిల్చింది. నెలరోజులుగా సమ్మెలతో ప్రజల జీవితాలు అట్టుడికిపోతున్నా ఆమె స్పందించడం లేదంటే ఆమెది విదేశీహృదయం అయ్యుండడమే కారణం.

జి. శివబాలాజీ,
హైదరాబాద్.

## తిరుమలగా గొలగమూడి

ఒక విశిష్ట వ్యక్తితో, సమాజము వన్నె వెలుగుతుందని సామెత నెల్లూరు జిల్లా కలెక్టరుగా శంకరన్. ఎస్పీలు జస్వాల్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి గార్లు గవర్నర్‌గా శరీన్‌గారు ముఖ్యమంత్రిగా వెంగళరావు ప్రసిద్ధి చెందినట్లు గొలగమూడి వెంకయ్యస్వామి విశిష్ట వ్యక్తిగా రాణిస్తున్నాడు. ప్రతి ఆగష్టు 18-24 వరకు వారం రోజులు ఆరాధనోత్సవాలు అతి వైభవంగా జరుగుతున్నాయి. గొలగమూడి కూడా తిరుమల తిరుపతి దేవస్థానంలాగా అభివృద్ధి చెందుతుంది. అక్కడి మాదిరిగానే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. అభినందనలు.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

## పాపం రూపాయి

రూపాయి విలువ రోజురోజుకీ దారుణంగా పడిపోతుంది. ఓట్ల కోసం ప్రభుత్వం చేపడుతున్న సబ్సిడీ పథకాలే రూపాయిని మింగేస్తున్నాయి. ఇప్పుడైనా సబ్సిడీ పథకాలకు, ఫ్రీ పథకాలకు చెక్ పెట్టకపోతే రూపాయి ఎక్కడికోపోతుంది.

వి. కళాజ్యోతి, హైదరాబాద్.


## 'ప్రభా'తం

పరాయిస్త్రీని తల్లిగా, చెల్లిగా, దేవతగా ఆరాధించే పవిత్రపావన సంస్కృతికి భారతావని పెట్టిందిపేరు. దేశానికి పేరు భరతుడనే రాజుదైనా, దానిని భారతమాత క్రిందకు అనువదించుకుని ఈ దేశ సంస్కృతిలో స్త్రీకి అత్యున్నత పీఠం వేసాం. ఈ దేశంలోని నదీప్రవాహాలన్నింటికి స్త్రీల పేర్లు పెట్టుకుని వాటిని పూజిస్తూ మురిసిపోతున్నాం. దేశంలోని లక్షల గ్రామాలకు కూడా ప్రతి గ్రామానికి ఒక స్త్రీయే గ్రామదేవతగా వుంటుంది. స్త్రీని దేవతగా ఆరాధించే భారతదేశంలాంటి దేశం ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. అయితే స్త్రీలపై అత్యాచారాల విషయంలోనూ ప్రపంచంలోని అన్ని దేశాలను కూడా మనం మించిపోతున్నామేమో అనే అనుమానాలు కలగకమానడం లేదు.

కాలం కదిలిపోతుంది... కోర్టులు పని చేస్తున్నాయి... పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు... పాలకులు చట్టాలు చేస్తున్నారు. కళ్లముందు దారుణాలు మాత్రం ఆగడంలేదు. ఢిల్లీలో నిర్భయ ఉదంతాన్ని జాతి ఇంతవరకు మరువలేదు. ఇంటికి వెళ్లడానికి స్నేహితుడితో కలిసి బస్సు ఎక్కిన పారామెడికల్ విద్యార్థినిపై ఆరుగురు కీచకులు అత్యంత దారుణమైన అత్యాచారానికి ఒడిగట్టి ఆమె మృతికి కారణమైన ఘటన తలచుకుంటే ఇప్పటికీ ఒళ్లు జలదరిస్తూనే వుంటుంది. మహానగరంలో ప్రధాన రోడ్లమీదే కదులుతున్న బస్సులోనే కిరాతకం చోటుచేసుకుంది. నిర్భయ ఘటన అంతర్జాతీయ సమాజాన్నే తట్టిలేపింది. మహిళల భద్రత కోసం కేంద్రప్రభుత్వం 'నిర్భయ' చట్టాన్నే తెచ్చింది. ఈ కేసులోని నిందితులందరినీ అరెస్ట్ చేయడం, వారిలో ఒకడు తీహార్‌జైలులో ఉరేసుకుని చావడం కూడా జరిగింది. నిర్భయ ఉదంతం జరిగాక మహిళల భద్రతపై దేశ వ్యాప్తంగా కూడా విస్తృత చర్చ జరిగింది. అత్యాచార నిందితులకు కఠినశిక్షలు, అవసరమైతే మరణశిక్షలు కూడా విధించే విధంగా చట్టాలను సవరించాలంటూ అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేసాయి. అత్యాచారాలను అరికట్టడానికి కఠినచట్టాలే మార్గమన్నట్లు మాట్లాడారు. ఆ తర్వాత ఎవరిపాటికి వాళ్లు తమ వాదనలను మరచిపోయారు. ఢిల్లీ సంఘటనతో అత్యాచారాల పర్వం ఆగిపోలేదు. నిర్భయ ఉదంతం తర్వాత ఢిల్లీలోనే పలు సామూహిక అత్యాచార ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇంకా జరుగుతూనే వున్నాయి.

ఆ పరంపరలోనిదే మొన్న వాణిజ్య రాజధాని ముంబైలో జరిగిన సంఘటన. ముంబై నగర శివార్లలోని మహాలక్ష్మి ప్రాంతంలో పాడుబడిన శక్తిమిల్స్ మరో అకృత్యానికి వేదికైంది. పాడుబడిన శక్తిమిల్స్‌లో ఫోటోలు తీసేందుకు తన సహోద్యోగితో కలిపి వెళ్లిన 22ఏళ్ల ఫోటో జర్నలిస్టుపై ఐదుగురు కామాంధులు కిరాతకానికి ఒడిగట్టారు. యువకుడిని చెట్టుకు కట్టేసి యువతిని బీర్‌బాటిల్‌తో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటన మొత్తం ముంబై నగరాన్నే ఉలిక్కిపడేలా చేసింది. అత్యాచారం జరిగిన ప్రాంతాన్ని బాధితురాలితోనే శుభ్రం చేయించారంటే కిరాతకుల శాడిజం ఏ స్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చు. బాధితులు చెప్పిన రూపురేఖల ఆధారంగా, ఓ పిల్లాడు చెప్పిన సమాచారంతో ముంబై పోలీసులు నిందితులను వెంటనే పట్టేసారు. ఇలాంటి కిరాతకుల వల్ల దేశానికిగానీ, వాళ్లుంటున్న వూరికిగాని, కనీసం వారిని కన్న తల్లిదండ్రులకు గాని ఎటువంటి ఉపయోగం లేదు. పాపం అని చెప్పి పాలాల్లో కలుపు మొక్కలను పెంచుకోలేం కదా... చంపితే పాపమని చెప్పి ఇంట్లో దూరిన పాములను చంపకుండా వదిలేయలేం కదా! సమాజానికే చేటుగా మారిన నేరస్తులూ అంతే! వారిని వదిలేస్తే ప్రజలు ప్రశాంతంగా వుండలేరు. వారి పీడ వదిలిస్తేనే ప్రశాంతంగా వుంటారు.

### దేవతలపై రాక్షసకాండ




స్వతంత్ర్య భారతదేశంలో స్త్రీకి భద్రత కరువవుతుందని చట్టసభల్లో అన్ని పార్టీలు గగ్గోలు పెడుతున్నా, మహిళలకు రక్షణ కల్పిస్తామంటూ కొత్త చట్టాలు తెచ్చినా... కామాంధమూకలకు కళ్లెం వేయలేకపోతున్నాయి. జనారణ్యంలో తిరిగే ఈ మృగాలకు కఠినశిక్షలు అమలు చేయనిదే లాభం లేదు.

దేశంలో మహిళా భద్రత అన్నది చట్టాలకు, నాయకుల ప్రసంగాలకు, చట్టసభలలో వాదోపవాదాలకు, వేదికలపై చర్చలకు, మీడియాలో కథనాల ప్రసారానికి మాత్రమే పరిమితమవుతుంది. ఆచరణలో అది శూన్యమవుతుంది. ఇప్పటివరకు దేశంలో జరిగిన అత్యాచార గణాంకాలను తీస్తే జరిగిన నేరాల సంఖ్యకు, నేరాలు బుజువై శిక్షలుపడ్డ కేసుల సంఖ్యకు పొంతన వుండదు. నేరాలు కొండంతగా, శిక్షలు గోరంతగా వుంటాయి. 2009-11 సంవత్సరాల మధ్య గణాంకాలనే తీసుకుంటే 68వేలకుపైగా అత్యాచార కేసులలో నేర నిరూపణ జరిగి శిక్షలు పడింది కేవలం 16వేల మంది నిందితులకే! ప్రతి నలుగురు రేప్ నిందితులలో ముగ్గురు మృగాళ్లు దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారని గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. దేశంలో నేరగాళ్లకు చట్టమంటే భయం లేకుండాపోయింది. నేరం చేసినా శిక్ష నుండి తప్పించుకోవచ్చనే భరోసా పెరిగింది. అబలల పట్ల క్రూరంగా వ్యవహరిస్తున్న కిరాతకులకు తప్పుచేసే ముందు శిక్ష గుర్తుకొచ్చేలా చట్టాలను అమలు చేయనంతవరకు ఈ అఘాయిత్యాలకు అంతువుండదు.

## 'అంతర్'జాతీయం

- మీడియా నియంత్రణ పాటించాలని ప్రధాని మన్మోహన్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆగష్టు 24వ తేదీన ఢిల్లీలో జాతీయ మీడియాసెంటర్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ వెంటాడీ వేధించడం ఎప్పటికి కూడా పరిశోధనాత్మక జర్నలిజానికి ప్రత్యామ్నాయం కాలేదన్నారు.
- దేశంలో అత్యున్నత వాస్తవాధికారం గల ప్రధాని బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తుండడంతో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ చెప్పిందే అంతిమనిర్ణయమవుతుందని రాజ్యసభ విపక్షనేత అరుణ్‌జైట్లీ అభిప్రాయపడ్డారు. రెండు అధికార కేంద్రాల వల్ల దేశం సంక్షోభంలో పడిందన్నారు.
- కర్నాటకలో రెండు లోక్‌సభస్థానాలకు జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మాండ్యా నియోజకవర్గం నుండి సినీనటి దివ్యస్పందన, బెంగుళూరు గ్రామీణం నుండి డి.కె.సురేష్‌కుమార్ గెలుపొందారు.
- 'సార్క్‌లా' భారతశాఖ అధ్యక్షుడిగా జమ్మూకాశ్మీర్ హైకోర్టు మాజీప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీ.ఎ ఖాన్ ఎన్నికయ్యారు. ఆయన రెండేళ్ల పాటూ ఈ పదవిలో కొనసాగుతారు.
- లష్కరేతోయిబా నిర్వాహకుడు జకీర్‌రెహ్మాన్ లఖ్వీతో తనకు విభేదాలున్నాయని, ఉగ్రవాదసంస్థలో తనను ఎదగనీయకుండా అడ్డుకోవడమే ఇందుకు కారణమని అరెస్టయిన ఉగ్రవాది తుండా పోలీసుల విచారణలో వెల్లడించాడు.
- ఆహారభద్రత బిల్లుకు ఆగష్టు 26వ తేదీన లోక్‌సభ ఆమోదం తెలిపింది. అయితే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఈ బిల్లు తెచ్చారని విమర్శించిన ప్రతిపక్ష బీజేపీ కూడా మద్దతు తెలుపడంతో ఈ బిల్లు గట్టెక్కింది. లోక్‌సభలో ఓటింగ్ సమయంలో సోనియాగాంధీ అస్వస్థతకు గురి కావడంతో ఆమెను వెంటనే ఎయిమ్స్‌కు తరలించారు.
- అంతర్జాతీయ సముద్రజలాల సరిహద్దులను అతిక్రమించారనే నేరంపై 35మంది భారత జాలర్లను శ్రీలంక పశ్చిమ తీరంలో ఆ దేశ నావికాదళం అరెస్ట్ చేసింది.
- బొగ్గుగనుల కేటాయింపులకు సంబంధించిన ఫైళ్లు మాయమైన మాట వాస్తవమేనని కేంద్రం అంగీకరించింది. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో విచారణ కోసం సీబీఐ అడుగుతున్న 236ఫైళ్లలో 189కనిపించడం లేదని పేర్కొంది.
- పాకిస్థాన్ బాలికాహక్కుల పోరాట యోధురాలు యూసఫ్ జాయ్ మలాలాకు అంతర్జాతీయ బాలల శాంతి పురస్కారం లభించింది. సెప్టెంబర్6న ఈ బహుమతిని మలాలాకు అందించనున్నారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- తెలంగాణపై కేంద్రం వెనక్కిపోదు. - కోదండరాం.
వ్యాఖ్య :- *కాకపోతే మునిగిపోతుందంటారు.*

వార్త :- కృత్రిమ శ్వాసపై దేశ ఆర్థికవ్యవస్థ. - ఆరెస్సెస్ చీఫ్ మోహన్‌భగవత్.
వ్యాఖ్య :- *ఇక వెంటిలేటర్ తీసేయడమే మిగిలిందంటారా?*

వార్త :- అవసరమైతే బ్రహ్మాస్త్రం. - లగడపాటి.
వ్యాఖ్య :- *దీన్ని ఎక్కడో తయారు చేయిస్తున్నట్లున్నారు.*

వార్త :- బొత్స, కిరణ్‌లదే ఈ పాపం. - తెలంగాణపై కేంద్రమంత్రి కిషోర్ చంద్రదేవ్.
వ్యాఖ్య :- *అందులో మీకు భాగం లేదంటారు.*

వార్త :- తెలంగాణ తెచ్చింది మేమే. - విస్తృత ప్రచారానికి టీ-మంత్రుల నిర్ణయం.
వ్యాఖ్య :- *ప్రకటన రాగానే పండగకాదు... కొంచెం ఆగండి.*

వార్త :- కాంగ్రెస్ తరపున పోటీచేస్తే డిపాజిట్ దక్కదు. - జేసీ.
వ్యాఖ్య :- *ఆ పార్టీ టిక్కెట్ మీద పోటీ చేయాలనే ఆశ ఇంకా మీలో వుందా..?*

వార్త :- నేను పార్లమెంటులో వుంటే ఉరేసుకునేదాన్ని. - నన్నపనేని.
వ్యాఖ్య :- *మీరు పరోక్షంగా సీమాంధ్ర ఎంపీలను ఆ దిశగా ప్రోత్సహిస్తున్నట్లుంది.*

వార్త :- కాంగ్రెస్ స్వార్థంతోనే ఈ చిచ్చు. - చంద్రబాబు.
వ్యాఖ్య :- *మీ స్వార్థం ఏమీ లేదంటారు.*

వార్త :- టీడీపీ ఎంపీల పోరాటం దేని కోసం. - వి.వి.రాఘవులు.
వ్యాఖ్య :- *వాళ్లనివాళ్లు కాపాడుకోవడం కోసం.*

వార్త :- గ్రేటర్ ప్రత్యేక రాష్ట్రం కావాలి. - దానం, ముఖేష్ డిమాండ్.
వ్యాఖ్య :- *అప్పుడైతే మీకు సీఎం ఛాన్స్ గ్యారంటీ.*

వార్త :- ఆర్థిక నేరస్తుల సంపద జప్తు చేయాలి. - హైకోర్టు.
వ్యాఖ్య :- *ఆ విధంగా చేస్తే అప్పుల కోసం ప్రపంచ బ్యాంకు ముందు జోలె పట్టబల్లేదు.*

వార్త :- అశ్లీలాలతో అత్యాచారాలు పెరగవ్... తగ్గుతాయి. - పూనంపాండే.
వ్యాఖ్య :- *అందుకేనా ఆ దిశగా మీరు బాగా కృషి చేస్తున్నారు.*

వార్త :- దేశంలో ఆర్థిక సంక్షోభం. - భాజపా.
వ్యాఖ్య :- *ఒక్క ఆర్థిక సంక్షోభమేంటీ... అన్నిరకాల సంక్షోభాలుంటే...*

వార్త :- విభజనకు ఆద్యుడు వైయస్సే. - గాలి ముద్దుకృష్ణమనాయుడు.
వ్యాఖ్య :- *గాలి మాటలంటే ఇవేనేమో?*

PDF Compressor Free Version



### విభజన ప్రకటన...

# ఉన్మాదపు చర్య



సభలో మాట్లాడుతున్న తులసీరెడ్డి

విభజన ప్రకటన చారిత్రాత్మక తప్పిదం...ఉన్మాద చర్య....ఆంధ్రరాష్ట్రాన్ని తీసుకెళ్ళి వట్టేటముంచితే చూస్తూ వూరుకోం... సమైక్యవాదులు మన గళాన్ని దిక్కులు పిక్కటిల్లేలా...ఢిల్లీకి వినపడేలా సమైక్యవాదం వినిపించాలని... జనగళంతో నేనుసైతం తోడై నిలుస్తానని 20సూత్రాల ఆర్థిక ప్రణాళిక అమలు కమిటీ ఛైర్మెన్ తులసీరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సమైక్యరాష్ట్ర పరిరక్షణ వేదిక ఛైర్మెన్ సి.రవీంద్రబాబు అధ్యక్షతన నెల్లూరు దర్గామిట్టలోని ఎన్జీవోభవనంలో సభ జరిగింది. ఈ సందర్భంగా తులసీరెడ్డి మాట్లాడుతూ లక్షల కోట్లు ఖర్చుపెట్టినా హైదరాబాదును నిర్మించలేరని రాష్ట్ర విభజన జరిగితే హైదరాబాదులో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణలేకుండా పోతుందని అభద్రతా భావంతో బతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేసారు. ఎన్జీవో భవనం నుంచి ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కెవిఆర్ పెట్రోలు బంకు వరకు భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు లక్ష్మణరెడ్డి, సైకాలజిస్ట్ కమలాకర్, సమైక్యరాష్ట్ర పరిరక్షణ వేదిక జిల్లా కోకన్వీనర్ డాక్టర్ కృష్ణమూర్తి, హిజ్రాల సంఘం నాయకులు అలేఖ్య పాల్గొన్నారు.

## బంద్ బండ

(2వ పేజీ తరువాయి)

సమ్మె మూలంగా ఆర్టీసీకి కోట్లలో నష్టం రాగా ప్రైవేట్ బస్సులు మాత్రం కోట్లలో దోచుకుంటున్నాయి.

నెల్లూరు నుండి హైదరాబాద్, బెంగుళూరులకు ప్రైవేట్ ట్రావెల్స్ వోల్వో హైటెక్ బస్సులను నడుపుతుంటాయి. హైదరాబాద్‌కు 24ఏసి బస్సులు, ఆరు హైటెక్ బస్సులు ప్రైవేటివి నడుస్తున్నాయి. అలాగే బెంగుళూరుకు రెండు వోల్వోలు, రెండు హైటెక్ బస్సులున్నాయి. హైదరాబాద్‌కు ఏ.సి బస్సుల్లో 650రూపాయలు, హైటెక్ బస్సుల్లో 450రూపాయలు ఛార్జీ. కాని ఈ సమ్మెకాలంలో ఏ.సి.బస్సులో 1500 రూపాయలు, నాన్ ఏసి బస్సుల్లో వెయ్యి రూపాయలు టిక్కెట్ పెట్టారు. బెంగుళూరు బస్సుల్లోనూ ఛార్జీలను రెండింతలు చేశారు. ఆర్టీసీ బస్సులు నడవక పోవడం, రైళ్లలో రిజర్వేషన్‌లు దొరకకపోవడంతో ప్రయాణీకులు చచ్చినట్లు అధికరేట్లు పెట్టి ఈ బస్సుల్లోనే ప్రయాణించాల్సి వస్తుంది. ఈ బస్సుల్లో కూడా టిక్కెట్లు దొరకడమంటే ఎమ్మెల్యే సీటు దొరికినంత కష్టంగా వుంది.

ముఖ్యంగా ఇది పెళ్లిళ్ల సీజన్ కావడం, మరోపక్క ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ జరుగుతుండడంతో ప్రజలకు ప్రయాణాలు తప్పడం లేదు. ఇక గ్రామాలలో ఆటోలు, టాక్సీలు రాజ్యమేలుతున్నాయి. గ్రామం నుండి పట్టణంలోకి రావడానికి ఆటోలే దిక్కవుతున్నాయి. దీంతో వాళ్ళు ప్రజల అవసరాలను సొమ్ము చేసుకుంటున్నారు. ఈ సమ్మె ఎప్పుడు ముగుస్తుందో ఆర్టీసీ బస్సులు ఎప్పుడు కదులుతాయో తెలియక ప్రజలు అవస్థ పడుతున్నారు.

### తరగతుల్లో....

# ఇక "నైతిక"పాఠాలు


విద్యార్థులను ఉన్నతభావాలు గలవారుగా తీర్చిదిద్దే క్రమంలో డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాలల్లో ఒక సబ్జెక్టుగా "నైతికవిద్య"ను ప్రవేశపెట్టనున్నారు. ఇందుకోసం విక్రమసింహపురి విశ్వవిద్యాలయంలో మూడు విడతలుగా శిక్షణలు పూర్తయ్యాయి. ఆగష్టు నెల 1వ తేదీ నుంచి నైతిక విద్య బోధన ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 27న హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో వైస్‌ఛాన్సలర్లు, డీన్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోరల్స్ అండ్ ప్రొఫెషనల్ ఎథిక్స్ అనే సబ్జెక్టును పెట్టి నేటితరానికి విలువల ఆవశ్యకతను తెలియజేయాలని ఈ సమావేశం నిర్ణయించింది. ఈ కోర్సు ప్రవేశపెట్టడానికి పునాది వేసింది హైదరాబాద్‌కు చెందిన ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్‌కుమార్. విద్యావ్యవస్థలో భారతీయ విద్యావ్యవస్థకు బీజమైన నైతికత లోపించిన కారణంగా కొన్ని దురదృష్టకర సంఘటనలకు యువత తప్పుదోవ పడుతుందని భావించి దీనికి పరిష్కారమార్గం వైపు ఆలోచన చేశారు. విద్యావ్యవస్థలో మార్పు అవసరమని ఉన్నత విద్యావంతులతో చర్చించి డిగ్రీ, పీజీ పాఠ్యాంశాల్లో నైతికవిద్యను ప్రవేశపెట్టాలని కృషి చేశారు. దీనికి ప్రభుత్వం అంగీకరించింది. అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ విద్యా సంవత్సరం నుంచి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో నైతిక విలువలపై పాఠ్యాంశం ప్రవేశపెట్టారు.

# అజ్మీర్‌లో ముస్లిం యూత్ సమైక్యప్రార్థనలు



నెల్లూరు జెండావీధిలోని ముస్లింయూత్ ఆధ్వర్యంలో ముస్లింలు ఇటీవల సమైక్యాంధ్రకు మద్దతుగా రాజస్థాన్‌లోని పవిత్రక్షేత్రం అజ్మీర్ దర్గాలో ప్రార్థనలు చేసినట్టు యూత్ ప్రతినిధి షేక్ ఖాలిద్ తెలిపారు. ఆగష్టు 27న అజ్మీర్ నుంచి నెల్లూరుకు చేరుకున్న సందర్భంగా ఖాలిద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తే తెలుగుతల్లిని ముక్కలు చేసినట్లేనని, ఆ పాపాన్ని సోనియా మూటకట్టుకోకుండా ఆమెకు మంచి మనసును ప్రసాదించాలని అల్లాని ప్రార్థించామని అన్నారు.

కార్యక్రమంలో షేక్ మీరామొహిద్దీన్, రబ్బు, రబ్బాని, అల్తాఫ్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version






ఆగస్టు 28వ తేదీన నెల్లూరులోని ఇస్కాన్ మందిరంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్‌కు జ్ఞాపికనందజేస్తున్న ఇస్కాన్ మందిరం ప్రతినిధి డా॥ సుఖదేవస్వామి

# నెల్లూరు కబుర్లు



శ్రీకృష్ణ భక్తుల అన్నదానానికి


## వేమిరెడ్డి వితరణ

శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని శ్రీకృష్ణభక్తులకు అన్నదానం కోసం ప్రముఖ పారిశ్రామికవేత్త, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి 2లక్షలు విరాళం ప్రకటించారు. ఈవిరాళాన్ని ఇస్కాన్ నిర్వాహకులకు సోమవారం నగరంలోని ఇస్కాన్ మందిరంలో అందజేశారు. నిరుపేదలు, అన్నార్తులకు ఆపన్న హస్తం అందించడంలో ముందుండే ప్రభాకరరెడ్డి శ్రీకృష్ణ భక్తులకు అన్న సంతర్పణకు ముందుకు వచ్చారు. విద్యాపరంగా తనవంతు చేయూతనందిస్తూ నిరుపేద విద్యార్థులను ఆదుకోవడంతో పాటు విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారు. శ్రీకృష్ణభక్తుల అన్నసంతర్పణకు విరాళం ప్రకటించడంపై ఇస్కాన్ నిర్వాహకులు, భక్తులు వేమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.

## బోసిపోతున్న కార్యాలయాలు

రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్న సమైక్యాంధ్ర ఉద్యమానికి ఊపు పెరుగుతుంది. ఇంతవరకు కార్మికులు ఎన్జీవోలు, సిబ్బంది బంద్‌లు చేస్తుండే వాళ్లు. ఇప్పుడు జిల్లా స్థాయి ఉన్నతాధికారులే సమైక్యాంధ్ర సమ్మెలో పాల్గొంటున్నారు. ఏజేసీ, డీఆర్‌ఓ, ఆర్‌డీఓలు, ఇతర శాఖల జిల్లాస్థాయి అధికారులు సమ్మెలో ముమ్మరంగా పాల్గొంటుండడంతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ కూడా బోసిపోయి కనిపిస్తున్నాయి.

## జాతీయ సదస్సుకు డాక్టర్ జగదీష్



న్యూఢిల్లీలో సెప్టెంబర్ 3 – 5ల మధ్య జరిగే 'నేషనల్ వర్క్‌షాప్ ఆన్ అవుట్‌స్కేలింగ్ ఫార్మ్ ఇన్నోవేషన్స్'లో పాల్గొనేందుకు స్థానిక నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్ సంస్థ డైరెక్టర్, ప్రపంచ ప్రఖ్యాత ప్రత్యామ్నాయ ఇంధనవనరుల నిపుణుడు డా॥ ఎ.జగదీష్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్, ఏసియా పసిఫిక్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి అసోసియేషన్స్, ట్రస్ట్‌ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే సదస్సును కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శరద్‌పవార్ ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా 250మంది సైంటిస్టులు ఈ సదస్సులో పాల్గొంటారు.

మాడరన్ "ఐ" ఆసుపత్రి

## నూతన శాఖ ప్రారంభం



కె.వి.రత్నంను సత్కరిస్తున్న డా॥ పి.ఎల్.రావు

నెల్లూరు నగరంలోని పొగతోటలో ఉన్న మాడరన్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో వేదాయపాళెంలో ఆసుపత్రి నూతన బ్రాంచిని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రత్నం విద్యాసంస్థల అధినేత కెవి రత్నం ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రజలకు ఇది మంచి అవకాశమని, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక టెక్నాలజీని అతితక్కువ ఖర్చుతో వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడరన్ ఐ ఆసుపత్రి నిర్వాహకులు పిఎల్‌రావు, డాక్టర్లు గోపాలకృష్ణ, జోతి, భారతి పాల్గొన్నారు.

## జైలులో జిల్లా జడ్జి తనిఖీలు

నెల్లూరు నగరంలోని కేంద్రకారాగారాన్ని నెల్లూరుజిల్లా జడ్జి ఎ.జగదీష్‌చంద్రరావు ఇటీవల ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జగదీష్‌చంద్రరావు, సంస్థ జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం.రామకృష్ణ, ఫ్యామిలీ జడ్జి కె.మధుసూదనరావు కేంద్రకారాగారాన్ని సందర్శించారు. ఫ్యామిలీ బ్యారెక్, ఆసుపత్రి నిర్వహణను గమనించారు. శిక్షపడ్డ ఖైదీలు, రిమాండ్ ముద్దాయిలతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. రిమాండ్ ముద్దాయిలను విచారించి వారి కేసుల్లో చార్జీషీట్లను పోలీసులు తొందరగా చేసేలా సదరు మెజిస్ట్రేట్లకు ఆదేశాలు జారీచేసారని పేర్కొన్నారు. జైలు సూపరింటెండెంటు రవికిరణ్ పాల్గొన్నారు.

## "మనసు చిత్రాలు"కు జమున పురస్కారం

ప్రముఖ రచయిత్రి సోమిరెడ్డి జమున పేరుతో ప్రతి ఏటా ప్రదానంచేసే రాష్ట్రస్థాయి నానీల అవార్డును ఈ ఏడాది "మనసు చిత్రాలు" అనే నానీ సంపుటికి ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు డా॥ పెళ్ళకూరు జయప్రద సోమవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వై.రామకృష్ణరావు రచించిన 'మనసుచిత్రాలు' అనే సంపుటి అవార్డుకు ఎంపికైందని తెలిపారు. సెప్టెంబరు 3వవారంలో నెల్లూరులో జరిగే ప్రత్యేక సభలో ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.

## జైలులో ఐజీ ఆరా

రాష్ట్ర జైళ్ళశాఖ ఐజీ సునీల్‌కుమార్ ఆదివారం నెల్లూరు వచ్చారు. జైలుశాఖ ఉన్నతాధికారి కుటుంబ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ఐజి నెల్లూరు కేంద్ర కారాగారానికి వెళ్ళారు. అక్కడ సూపరింటెండెంట్ రవికిరణ్, డిప్యూటీ సూపరిం టెండెంట్ చంద్రశేఖర్, జైలర్లు, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. పలు ఫైళ్ళు పరిశీలించారు. ఇటీవల జైలులో చోటుచేసుకున్న పరిణామాలపై ఫిర్యాదులు ఆరోపణలపై ఐజి ఆరాతీసారు.

వైద్య కళాశాలకు

## ఏసీ సుబ్బారెడ్డి పేరు

నెల్లూరు నగరంలోని దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాలకు ఏసీసుబ్బారెడ్డి పేరును పెట్టనున్నారు. దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో ఉన్న పంద ఎకరాల ఆవరణంలో 352కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైద్యకళాశాలకు ఏసీసుబ్బారెడ్డి పేరును ధృవీకరిస్తూ ప్రభుత్వం ఆగష్టు 24న ఉత్తర్వులను వైద్యకళాశాల ఇంటర్నెట్‌లో పెట్టడం జరిగింది. మొత్తానికి ఆనం బ్రదర్స్ అనుకున్నది సాధించారు.

## విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

సమైక్యాంధ్ర విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ సంపూర్ణమైంది. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛంధంగా మూసివేశారు. తరగతులు నిర్వహిస్తున్న కొన్ని కార్పొరేట్, ప్రేవేట్ పాఠశాలలు కళాశాలలను బంద్ నిర్వాహకులు మూయించారు. ఉపాధ్యాయుల సమ్మెతో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు మూతపడడంతో విద్యాసంస్థల బంద్ సంపూర్ణమైంది.

## వాత్సల్యలో అన్నదానం

నెల్లూరు నగరం భక్తవత్సలనగర్‌లోని వాత్సల్య అనాథాశ్రమంలో ఆదివారం మాజీ కార్పొరేటర్ ఆనం జయకుమార్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ అనాథ విద్యార్థుల మధ్య తన పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి విజయకుమార్, మోహన్, బాబు, ఏసునాయుడు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులురెడ్డి, రఘురాం, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముసవ్వీర్‌కు 'మిరాకిల్' అవార్డు



నెల్లూరు నగరం జెండావీధికి చెందిన స్వర్ణకారుడు, సూక్ష్మ స్వర్ణనమూనాల సృష్టికర్త షేక్ ముసవ్వీర్‌కు మిరాకిల్ అవార్డును సాధించారు. మిరాకిల్ రికార్డు జూరీటీం కోఆర్డినేటర్ రవీంద్ర ఆగష్టు 24న ఈ రికార్డు పత్రాన్ని, పతకాన్ని జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ చేతుల మీదుగా ముసవ్వీర్‌కు అందజేశారు. బంగారుతీగతో ఆంగ్లంలో రూపొందించిన జాతీయ గీతానికి గాను ముసవ్వీర్‌కు ప్రపంచరికార్డు లభించింది. 1.4గ్రాముల బంగారుతో 298బంగారు అక్షరాలతో జాతీయ గీతాన్ని రూపొందించడంతో ముసవ్వీర్‌ను ఈ అవార్డు వరించింది. ఇప్పటికే ముసవ్వీర్ బుక్ ఆఫ్ స్టేట్‌రికార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్‌ఆఫ్ రికార్డు, అమేజింగ్ రికార్డులను సాధించారు. ఈ సందర్భంగా ముసవ్వీర్ రూపొందించిన పలుసూక్ష్మ స్వర్ణనమూనాలను కలెక్టర్ శ్రీకాంత్ తిలకించారు. మిరాకిల్ ప్రపంచ రికార్డును అందుకొన్న సందర్భంగా ముసవ్వీర్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.

## డికెడబ్ల్యూ ప్రిన్సిపాల్‌కు సన్మానం



నెల్లూరు నగరంలోని దొడ్ల కౌసల్యమ్మ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారదాదేవి పదవీ విరమణ సందర్భంగా సోమవారం డికెడబ్ల్యూ కళాశాలలో విక్రమ సింహపురి యూనివర్శిటీ విశ్వవిద్యాలయ స్పోర్ట్సు పిడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఆగష్టు 30వతేదీన ఆమె పదవీవిరమణ చేయనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముందుగా సన్మానించారు. శాలువాలు పుష్పగుచ్ఛాలిచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శారదాదేవి మాట్లాడుతూ డికెడబ్ల్యూ కళాశాలలో ఎక్కువకాలం పనిచేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రవీంద్రమ్మ, విక్రమసింహపురి స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి చంద్రమోహన్, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొండలరావు, డిఎస్‌డివో యతిరాజ్, ప్రభాకరరెడ్డి, సిబిసిఐడి శ్రీనివాసులురెడ్డి కళాశాల స్పోర్ట్స్ బోర్డు సభ్యులు కుసుమకుమారి ఉమామహేశ్వరి, దయాకర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆపేస్తాం

### ఉద్యోగుల ఐకాస హెచ్చరిక

ఆగష్టు 30వతేదీలోగా సీమాంధ్ర ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేయకుంటే వారి ఇళ్ళకు కరెంటును నిలుపుదల చేస్తామని విద్యుత్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ హెచ్చరించింది. 2వతేదీ నుంచి జేఏసీ సమ్మెలోకి వెళుతున్న నేపథ్యంలో సీమాంధ్ర ప్రాంతంలోని జిల్లాల జేఏసీలతో సమావేశాలు నిర్వహించేందుకు జేఏసీ రాష్ట్ర నాయకులు టూర్‌ప్రోగ్రాంను ఏర్పాటుచేశారు. విద్యుత్ ఉద్యోగులు జేఏసీ ఛైర్మెన్ సాయిబాబా, కన్వీనర్ పి.శ్రీనివాసరావు కో-ఛైర్మెన్ సాయిబాబా తదితరులు విద్యుత్ ఉద్యోగులు జేఏసీ సమావేశం నగరంలోని జిల్లా విద్యుత్‌భవన్‌లో జరిగింది.

## కదంబం

# మసి

డాట్ల దేవదానంరాజు,
యానాం, 94401 05987

వన్నె చిన్నెల నెమలి ఒకటి
పురివిప్పి నృత్యకేళీ విలాసంతో
తన్మయత్వంగా...లోకాన్ని మరిచింది
వేటగాడి చూపుల బాణం
గురి చూస్తుందేమో
కొంచెం అలికిడి చేయాలి.

వంకర కొమ్ముల అందమైన జింక ఒకటి
అభయారణ్యపు కొస
భయంలేకుండా తిరుగుతూంది
శ్మశాన నిశ్శబ్దం...
అదాటున పిడుగు పడుతుందేమో
కొంచెం పిరికి మందుపోయాలి

సుడిగుండాల వరద నది
ఉరకలెత్తి పరుగులు
తీరాన కట్టిన పడవలు ఊగుతున్నాయి
ఎగసిన అలలు
గట్టుతెగుతుందేమో
కొంచెం సముద్రం వెడల్పు చేయాలి.

చెంగున గెంతుతూ మేకపిల్ల
తల్లి నుంచి విడిపడి
పరవశంగా విహరిస్తూంది
రక్తమాంసాల బలుపుల తూకం
అలసి సొమ్మసిల్లుతుందేమో
కొంచెం నిదానం నేర్పాలి
ఉచ్ఛం నీచం మరచిన మృగాడు
ఎరుపెక్కినకళ్ళను
పసిమొగ్గల చుట్టూ తిప్పుతున్నాడు
నిస్సిగ్గుల అత్యాచారం...
పాశవికంగా గొంతు నులుముతాడేమో
కొంచెం ఉరితాడునేయాలి

ఉగ్గు తాగుతున్న
ఆడశిశువు పెనుగులాడుతూంది
శక్తిని నమ్మకాన్ని
ఇచ్చే వారెరీ?

# కేసీఆర్ డబుల్‌యాక్షన్

## గల్పిక

అది సిద్ధిపేటలోని కేసీఆర్ ఫామ్‌హౌస్... మంచినీళ్ళబాటిల్‌ను ముందు పెట్టుకుని టీవీలో వార్తలు చూస్తున్నాడు. ఢిల్లీలో సిడబ్ల్యూసి భేటీ జరుగుతుందని అతికొద్దిసేపట్లో తెలంగాణపై నిర్ణయం రాబోతుందని న్యూస్‌ఛానెల్స్ చెబుతున్నాయి. కేసీఆర్ మంచినీళ్ల తాగుతూ టెన్షన్‌తో టీవీ చూస్తున్నాడు. అంతలో కేటీఆర్ లోపలకు వచ్చాడు. ఏంటి నాన్న అంత టెన్షన్‌గా వున్నారని కేసీఆర్‌ను అడిగాడు. ఇంకొద్దిసేపట్లో తెలంగాణపై సిడబ్ల్యూసి నిర్ణయం ప్రకటించబోతుందని చెప్పాడు. కేటీఆర్ కూడా టీవీని ఆసక్తిగా చూడసాగాడు. అప్పుడే దిగ్విజయ్‌సింగ్ మీడియా ముందుకొచ్చాడు. ఆయన ఏం చెబుతాడా అని కేసీఆర్‌లో టెన్షన్ ఎక్కువైంది. దిగ్విజయ్‌సింగ్ మాట్లాడుతూ... ఇప్పుడే సిడబ్ల్యూసి భేటీ ముగిసింది. మా పార్టీ మేధావులమంతా రెండు గంటల పాటు తీవ్రంగా చర్చించి ఒక నిర్ణయాని కొచ్చాం... పది జిల్లాలతో కూడిన తెలంగాణను ఏర్పాటు చేయబోతున్నాం అని చెప్పాడు. ఆ మాట వినగానే కేటీఆర్ యాహూ... అంటూ ఆనందంతో గంతులువేస్తూ... కళ్ళు తిరిగి క్రింద పడిపోతున్న తన తండ్రి కేసీఆర్‌ను చూసాడు. ఆందోళనతో పరుగెత్తి ఆయనను పట్టుకుని సోఫాలో పడుకోబెట్టాడు. ఆయన తాగుతున్న మంచినీళ్లనే ఆయన ముఖం మీద చల్లాడు. నీళ్లు పడడంతో కేసీఆర్ మళ్లీ ఈ లోకంలోకి వచ్చాడు. కేటీఆర్ వుండి... ఏంటి డాడీ... తెలంగాణ వచ్చిందనే ఆనందాన్ని తట్టుకోలేక పోయావా... కళ్ళు తిరిగి క్రింద పడబోయావు అని ప్రశ్నించాడు. అందుకు కేసీఆర్... తెలంగాణ వచ్చిందనే ఆనందం కాదురా పిచ్చినా కొడకా... తెలంగాణ వస్తుందనే బాధ నా గుండెని పిండేసింది. తెలంగాణ వస్తే నిన్ను నన్ను వీధినపోయే కుక్కలు కూడా పట్టించుకోవు... తెలంగాణ రాకుంటేనే మనం ఇక్కడ ఉద్యమహీరోలం... వస్తే జీరోలం అని చెప్పాడు. మరి ఇప్పుడేం చేద్దామని కేటీఆర్ అడిగాడు. దానికి కేసీఆర్... సోనియాగాంధీ ఇంత తొందరగా నా కొంప ముంచుతుందనుకోలేదు. ఇప్పటిదాకా తెలంగాణ ఉద్యమం పేరు చెప్పుకుని సీట్లు, పచ్చనోట్లు సంపాదించుకుంటున్నాం. తెలంగాణ వచ్చిందంటే మనకు ఆ రెండూబంద్. కాబట్టి ఏదో ఒకటి చేసి తెలంగాణ ఆపేందుకు ప్రయత్నిస్తానని చెప్పి హైదరాబాద్‌కు బయలుదేరాడు.

★★★★★

తెలంగాణభవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసాడు. తన ఇంటి నుండి బయలుదేరిన కేసీఆర్ అప్పుడే తెలంగాణభవన్‌కు చేరుకున్నారు. తెలంగాణవాదులంతా ఆయనకు వీరతిలకాలు దిద్ది, ఈ తెలంగాణ మీ పోరాట ఫలితమేనన్నా అని అనసాగారు. కేసీఆర్ పైకి తెలంగాణ వచ్చినందుకు సంతోషంగా వున్నట్లు నటిస్తూ... మనసులో వెత్తనా కొడకల్లారా... నా చావక్రిందకి నేనే నీళ్లు తెచ్చుకున్నానురా... ఆ విషయం మీకు తెలియదు... తెలంగాణ ఇచ్చినందుకు సీమాంధ్రులకంటే సోనియా గాంధీని ఎక్కువగా తిట్టుకుంటున్నది నేనేనుకున్నాడు. ఆయన నేరుగా వెళ్లి విలేకరుల ముందు కూర్చున్నాడు. విలేకర్లతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చేసింది. ఇక హైదరాబాద్‌లో మేమే రాజ్యమేలుతాం... సీమాంధ్ర ఉద్యోగులందరినీ రైలెక్కించి ఇళ్లకు పంపిస్తాం. ఆ ఉద్యోగాలన్నింటిని చదువు సంధ్య లేకుండా మా వెంట రౌడీలుగా తిరుగుతున్న వాళ్లకిప్పించుకుంటాం... హైదరాబాద్‌లో ఒక్క సీమాంధ్రుడు కూడా కనిపించకూడదు. కనిపిస్తే తంతాం... సీమాంధ్రులకు ఇదే మా సవాల్... మీకు చేతనైతే... మీకు సత్తావుంటే తెలంగాణను ఆపండి... ఇదే సవాల్ అంటూ ప్రెస్‌మీట్ ముగించాడు. కేసీఆర్ ప్రకటనల మీద సీమాంధ్రలో ఆందోళనలు చెలరేగాయి. కేసీఆర్ ప్రకటనపై అన్ని పార్టీలు స్పందించాయి. సీమాంధ్రలో ఉద్యమం రెట్టింపయ్యింది. కాని ఈ ఉద్యమం వల్ల కూడా కేంద్రంలో మార్పు రాలేదు. ఎంతగా ఉద్యమం చేసినా తెలంగాణ ఇచ్చేది ఇచ్చేదేనని సోనియా గాంధీ నిర్మొహమాటంగా ప్రకటించింది. దీంతో కేసీఆర్ గుండెల్లో రాయి పడింది. ఇక లాభం లేదనుకుని వరుసగా కిరణ్‌కుమార్‌రెడ్డి, శైలజానాథ్, ఆనం రామనారాయణరెడ్డి, లగడపాటి రాజగోపాల్, స్టైల్ ఆఫ్ సింహపురి ఆనం వివేకానందరెడ్డి, గంటా శ్రీనివాసరావు, టి.జి.వెంకటేష్, ఏరాసు ప్రతాప్‌రెడ్డిలకు ఫోన్ చేసి... మీరు మగాళ్లయితే, మీలో రోషం, పౌరుషం వుంటే తెలంగాణను అడ్డుకోండి చూస్తాను... మీకే మాత్రం సిగ్గుశరం వున్నా తెలంగాణను ఆపండి... బస్తీమేసవాల్ అని ఫోన్‌లోనే ఛాలెంజ్ చేసాడు. దాంతో రోషమొచ్చి వీళ్లంతా సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్నా, వారు రాజీనామాలు చేసినా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టి ప్రత్యేకతెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ ప్రకటించింది. ఈ ప్రకటనతో కేసీఆర్‌కు పిచ్చెక్కినట్లయ్యింది. తెలంగాణను సీమాంధ్ర కేంద్రమంత్రులు మాత్రమే అడ్డుకోగలరనే నిర్ణయానికి వచ్చాడు. వెంటనే ఢిల్లీకి వెళ్లాడు. అక్కడ చిరంజీవి ఇంట్లో కేంద్ర మంత్రులు కిల్లి కృపారాణి, కిషోర్ చంద్రదేవ్, పల్లంరాజు, పురంధరేశ్వరి, కావూరి సాంబశివరావు, పనబాక లక్ష్మి, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, జె.డి.శీలం వున్నారు. కేసీఆర్ వారి వద్దకు వెళ్లి... మీకు రోషం, పౌరుషం వుంటే మీ మంత్రి పదవులకు రాజీ నామాలు చేసి తెలంగాణను అడ్డుకోండి అని సవాల్ విసిరాడు. దానికి చిరంజీవి... తెలుగు డిక్షనరీలో నాకు నచ్చని పదాలు రోషం, పౌరుషం అని అన్నాడు.

మిగతావాళ్లు కూడా... సమైక్యాంధ్రకు మద్దతుగా రాజీనామాలు చేయమని సోనియాగాంధీ ఆదేశిస్తేనే చేస్తాం అని చెప్పారు. ఆ మాటతో కేసీఆర్... నా ఖర్మ... ఆ సీమాంధ్ర వాళ్లు మిమ్మల్ని గెలిపించుకుని తగలబడ్డారు... అని తిట్టుకుంటూ నిరుత్సాహంతో తిరుగుముఖం పట్టాడు.

★★★★★

# వేమన పద్యం ఒక నీతి బోధ



గిరిజాలక్ష్మిని సన్మానిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు పురమందిరంలోని రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక మందిరంలో ఆగస్టు 24న వర్ధమాన సమాజం అధ్వర్యంలో వేమన జయంతి సభ జరిగింది. సభకు సమాజ అధ్యక్షులు పంబేరు వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా కార్యదర్శి మజ్జిగ ప్రభాకర్‌రెడ్డి, తెలుగు భాషోద్యమ సమితి జిల్లా అధ్యక్షులు ఆచార్య ఆదిత్య, బాలభవన్ డైరెక్టర్ జి.సుభద్రదేవి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్‌రావు, కార్యదర్శి కొండాచారి తదితరులు పాల్గొన్నారు. ప్రధానవక్తగా నెల్లూరు మూలాపేటలోని వేదసంస్కృత కళాశాల లీడర్ డాక్టర్ కె.గిరిజాలక్ష్మి ఉపన్యసించారు. వేమన ప్రతి పద్యం ఒక నీతిబోధ అని ఆమె పేర్కొన్నారు. ఆయన పద్యం రాని ఆంధ్రుడే లేడని అన్నారు. ఆయన పద్యాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని అన్నారు. ఈ సందర్భంగా సాహితీ కోవిదులు మోపూరు వేణుగోపాలయ్య, ప్రధాన వక్త డాక్టర్ కె.గిరిజాలక్ష్మిలను వర్ధమాన సమాజం దుశ్శాలువా, పుష్పమాలలతో గౌరవంగా సత్కరించింది.

# కవిత్రయ జయంత్యుత్సవ సభలు

నెల్లూరులోని రావు బహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1,2 తేదీలలో కవిత్రయ జయంత్యుత్సవ సభలు జరుగనున్నట్లు తిక్కవరపు రామరెడ్డి కవిత్రయ జయంతి సంఘము అధ్యక్షులు పి.వి.రమణారెడ్డి, కార్యదర్శి బి.వి.నరసింహం తెలిపారు. ఆగస్టు 31న సాయంత్రం సభలో నన్నయకవితా వైభవంపై శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాచార్యులు ఆచార్య జి.డి.నాయుడు, సెప్టెంబరు 1 సాయంత్రం సభలో కవిబ్రహ్మ తిక్కన కవితాతత్త్వములపై విశ్రాంత సంస్కృతాంధ్ర భాషాచార్యులు ఆకొండి విశ్వనాథం, 2వతేదీ సాయంత్రం సభలో ఒంగోలు ఆంధ్ర పద్యకళాపరిషత్ అధ్యక్షులు చదలవాడ లక్ష్మీనరసింహారావు, ఎఱ్ఱన కవితా వైశారద్యముపై ఉపన్యసిస్తారని తెలిపారు. సాహితీ రసజ్ఞులు మిక్కిలిగా పాల్గొని సభను జయప్రదం చేయమని కోరుతున్నారు.

# గిడుగు జయంతిసభ

నెల్లూరులోని వర్ధమాన సమాజం భవనంలో ప్రగతిశీల ప్రజావేదిక, నెల్లూరుజిల్లా తెలుగు భాషోద్యమ సమితిల సంయుక్త నిర్వహణలో ఆగస్టు 25న గిడుగురామూర్తి 150వ జయంతి సభ జరిగింది. సమితి ప్రధాన కార్యదర్శి శీనయ్య సభకు అధ్యక్షత వహించగా ప్రధానవక్తగా ప్రజాసాహితి పత్రిక సంపాదకులు, పిఎస్ నాగరాజు పాల్గొన్నారు. శీనయ్య మాట్లాడుతూ గత శతాబ్ది చివరిదశకంలో మొదలైన ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగుభాష స్వరూపం వింత పోకడలు పోతుందని తెలుగు వాళ్ళందరూ తెలుగు భాష మాట్లాడేరోజు రావాలని ఆశాభావం వ్యక్తం చేసారు. పిఎస్ నాగరాజు మాట్లాడుతూ చరిత్ర గమనాన్ని వేగవంతం చేసినవాడే మహాకవిగా భావిస్తే, వ్యవహారిక భాషోద్యమాన్ని నడిపిన గిడుగు రామ్మూర్తి కూడా మహాకవి అని అన్నారు.

కార్యక్రమంలో కవులు ఆలూరి శిరోమణిశర్మ, వరదరాజులు, నాగరత్నం, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా

# బ్రాహ్మణుల నిరసన

నెల్లూరులోని మద్రాస్ బస్టాండు దగ్గర గల ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ఆగస్టు 24న రాష్ట్ర విభజన నిర్ణయానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించింది. తొలుత ప్రకాశంపంతులు 114వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించింది. బ్రాహ్మణసభ, బాలాజీనగర్ బ్రాహ్మణ సేవాసంఘం, దక్షిణ సింహపురి బ్రాహ్మణసంఘం, సర్వేపల్లి చారిటబుల్‌ట్రస్ట్ తదితర బ్రాహ్మణ సంఘాలు ఏకమై సమాఖ్యగా ఏర్పాటై ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు గుడ్లదొన వాసుదేవరావు, జనుకపల్లి కామేశ్వరప్రసాద్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది.

# విశ్వహిందూ పరిషత్ నిరసన

అయోధ్యలో చౌరాసి కోసి పరిక్రమయాత్ర కార్యక్రమాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మఠం దయానందస్వామి, రామకృష్ణ మఠం గోపిస్వామి మాట్లాడుతూ అయోధ్యలో పంచక్రోసి పరిక్రమణను పూజ్యధర్మాచారులు, సాధువులు, సంతులు ప్రారంభించారని యూపీ ప్రభుత్వం అనేక అడ్డంకులు కల్పిస్తూ అశోక్‌సింగాల్‌జీ, ప్రవీణ్‌బాయ్ లాంటి నేతలను అరెస్టు చేయడం బాధాకరమన్నారు. కేంద్ర, యూపీ ప్రభుత్వాలు ఇటువంటి అనుచిత కార్యక్రమాలను నిలిపివేసి వెంటనే అయోధ్యలో సాధుసంతులను విడుదల చేయాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్‌కలెక్టర్ బి.లక్ష్మీకాంతంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి ప్రాంత సమన్వయ కార్యదర్శి ఎం.రామమోహన్‌రావు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



## మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

కుటుంబంలో సఖ్యత, అవగాహనలు సరిగా ఉండవు. చేపట్టిన పనులు సరిగా జరగక టెన్షన్ పడు తుంటారు. యజమానులకు వర్కర్లతో సమస్యలుంటాయి. గృహ, వస్తు, వాహన రిపేర్లుంటాయి. వృత్తి పరంగా విశ్రాంతి దొరకని స్థితి. వృత్తి వ్యాపారాలలో ఆదాయము పెరుగుతుంది. అభివృద్ధి బాగుంటుంది. ఆర్థిక సమస్య లను అధిగమిస్తారు.

## వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్ష1, 2పాదాలు

ఆర్థిక వ్యవహారాలనైనా, లౌకిక వ్యవహారాలనైనా జాగ్రత్తగా నిర్వహించవలసి ఉంటుంది. ఇంట శుభ కార్యాలు నిర్ణయింశాగలవు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొంటారు. కుటుంబంలో కొద్ది విభేదాలుండినా సర్దుబాటు చేసికొంటారు. స్థలాలు భూములు కొనే విషయాలపై కుటుంబ వ్యక్తులతో చర్చిస్తారు. వృత్తివ్యాపారాలలో మంచి అవకాశాలు దొరికి ఆదాయం పెరుగుతుంది.

## మిధునం

మృగశిర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

సోదరులు బంధుమిత్రులతో సత్సంబంధాలు ఏర్పడడం, అనుకున్నపనులు నిదానంగా జరగడం ఉంటుంది. వ్యాపార పెట్టుబడులకు ఆహ్వానాలంద గలవు. వృత్తివ్యాపారాలలో ఆటంకాలు అధిగమించి ఆదాయం పెంచుకొంటారు. చెల్లింపులు సకాలంలో జరుగుతాయి. కోర్టు కేసులందు అనుకూలత, రావలసిన బాకీలు కొంత రాబట్టుకొనడం జరుగుతుంది.

## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

వృత్తివ్యాపారాలలో అభివృద్ధి బాగుండి, ఆదా యంతో పాటు గుర్తింపు గౌరవాలు బాగుంటాయి. ఆర్థిక ఇబ్బందులు సర్దుబాటు కాగలవు. ఇతరులతో కఠినంగా ప్రవర్తించవద్దు. బిడ్డల విద్యావివాహ విషయాలపై కొంత ఆందోళన ఉంటుంది. అవసరాలకు డబ్బు సర్దుబాటు కాగలదు. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు ఆలస్యం కావచ్చును.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

అనుకున్న పనులను పట్టుదలతో నెరవేర్చుకొంటారు. కొత్త పెట్టుబడులకు, వ్యాపార విస్తరణకు అవకాశాలు దొరుకుతాయి. ఎటువంటి హామీలు, ఋణాలు ఇవ్వకండి. ఆదాయం తృప్తికరంగా ఉండినా, ఏదో ఒక రూపంలో అదనపు ఖర్చులుంటాయి. సభలు సమా వేశాలలో ప్రముఖపాత్ర నిర్వహిస్తారు. పెళ్లి ఒడుదుడు కులతో సాగుతాయి.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

కుటుంబసభ్యులతో సమస్యలు రాకుండా సర్దుబాటు చేసికొనండి. ఖర్చులుపెరిగి ఆదాయం తగ్గి ఆర్థికంగా ఇబ్బందులనెదుర్కొంటారు. చేపట్టిన పనులందు అనుకూలత తక్కువ. బంధువులతో అభిప్రాయభేదాలు ఏర్పడవచ్చును. కేసులు వాయిదా పడగలవు. వృత్తి పరంగా అనుకూలత, గౌరవం బాగుండినా ఆదాయం సామాన్యం. శుభకార్యాలలో పాల్గొంటారు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వ్యాసి

తేది. 30.08.2013 నుండి
తేది. 05.09.2013 వరకు

ఈ వారం మేషంలో కేతువు, మిధున కర్కాటక సింహరాశులలో చంద్రుడు, మిధునంలో గురువు, కర్కాటకంలో కుజుడు, సింహంలో రవిబుధులు, కన్యలో శుక్రుడు, తులలో శనిరాహువులు సంచరిస్తారు.

### పంచాంగము:

తేది. 05.09.2013 ఉపాధ్యాయ దినోత్సవం

### ముహూర్తములు

తేది 30 శుక్రవారము ఉదయం గంట 8.10లకు కన్యా లగ్నమున వ్యాపార, గృహారంభ, వివాహములు.

### శ్రావణమాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 30 | శుక్ర | నవమి | ఉ॥గం.6.40వ॥ |
| తేది. 31 | శని | దశమి | ఉ॥గం. 8.36వ॥ |
| తేది. 01 | ఆది | ఏకాదశి | ఉ॥గం. 10.40వ॥ |
| తేది. 02 | సోమ | ద్వాదశి | మ॥గం. 12.39వ॥ |
| తేది. 03 | మంగళ | త్రయోదశి | మ॥గం. 2.23వ॥ |
| తేది. 04 | బుధ | చతుర్దశి | సా॥గం.3.47వ॥ |
| తేది. 05 | గురు | అమావాస్య | సా॥గం.4.44వ॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

అనుకున్న పనులకు ఆటంకాలు కలగడం వల్ల ఆందోళనగా ఉంటుంది. యజమానులకు వర్కర్లతో సమస్యలుంటాయి. వృత్తివ్యాపారాలలో అభివృద్ధి, వ్యాపకము, రాబడి బాగుంటుంది. ఇంట్లో ఆత్మీయులకు గాని, మీకు గాని ఆరోగ్యం సరిగా ఉండదు. రావలసిన బిల్లులు, బాకీలు నిలబడిపోతాయి. స్థిరాస్తుల క్రయ విక్రయాలలో తొందరవద్దు.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థికంగా బాగుండినా, అదనంగా ఖర్చులు పెరుగుతాయి. వ్యాపార వర్గాలకు అభివృద్ధి ఆదాయం బాగుంటుంది. వృత్తిపరంగా శ్రమ ఉండినా ఆశించిన ఆదాయం ఉండదు. యాజమాన్యాలకు వర్కర్లతో ఇబ్బందులుంటాయి. కుటుంబసభ్యులతో సామరస్యం ప్రదర్శించడం మంచిది. శుభకార్యాలలో పాల్గొంటారు. శుభకార్య ప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

కుటుంబ బంధువులతోను పిల్లలతోను సమస్య లుండవచ్చు. స్థిరాస్తుల వ్యవహారాలు వాయిదా వేసి కొనడం మంచిది. సొంత పనులను ఎంత సామర్థ్యంతో నడిపినా ఆటంకాలు కలుగవచ్చును. వాహనాలు నడిపే వారు, యంత్రాలతో పనులు చేసేవారు జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది. వృత్తివ్యాపారాలలో మంచి అవకాశాలు దొరకడం, ఆదాయం పెరగడం ఉంటుంది.

## మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

కొన్ని ముఖ్యనిర్ణయాలు తీసికొనడంలో వెనకడుగు వేస్తారు. వ్యాపారవర్గాలకు అభ్యున్నతి అవకాశాలు చేజారి పోవచ్చును. వృత్తివ్యాపారులకు రాబడి సంతృప్తికరంగా ఉండినా ఖర్చులు అదుపులో ఉండవు. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు, కోర్టు వ్యవహారాలు వాయిదా పడగలవు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. బంధువర్గంతో విభేదాలు కలుగకుండా చూసుకొనాలి.

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఖర్చులు అధికమై అవసరాలకు ఋణాలు చేయవలసి రావచ్చును. అనవసర వ్యవహారాలలో జోక్యం చేసుకొనవద్దు. నష్టపడే అవకాశం ఉన్నది. సంప్రదింపులు ఒప్పందాలు ఒక తీరుకు చేరగలవు. వృత్తివ్యాపారాలలో రాబడి సామాన్యం. అయితే రాబడి పెంచుకొనే నిర్ణయాలు, ఆలోచనలు చేస్తారు. పనులు నిదానంగా జరుగుతూ ఆందోళన కలిగిస్తాయి.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

శాస్త్ర సాంకేతిక కళారంగాల వారికి మంచి అవకా శాలు, సత్ఫలితాలు పొందుతారు. వృత్తివ్యాపార వర్గాల వారికి రాబడి తగ్గి ఖర్చులు ఏర్పడతాయి. బంధువర్గంతో సత్సంబంధాలు నెలకొల్పుకొంటారు. ఉద్యోగులకు అధికారుల నుండి, పబ్లిక్ నుండి ఆదరణ అభిమానాలు బాగుంటాయి. పనులు నెరవేర్చుకొనడానికి బాగా శ్రమ పడతారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

# పేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా॥నాగార్జున

నెల్లూరు జిల్లాలో వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని, వైద్యశాలలకు వస్తున్న పేదరోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య విధాన పరిషత్ కమీష నర్ డా॥ నాగార్జున పేర్కొన్నారు. ఆగస్టు24న జిల్లాకు విచ్చేసిన ఆమె, నగరంలోని స్టోన్‌హౌస్‌పేట రేబాల చిన్నపిల్లల ఆసుపత్రి, ఏసీ కూరగాయల మార్కెట్ వద్దనున్న జూబ్లీ ప్రసూతివైద్యశాల, పొదలకూరురోడ్డులోని టీబి ఆసుపత్రి, దర్గామిట్టలోని డీఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిని అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. ప్రభుత్వ వైద్యశాలలకు వస్తున్న రోగులపట్ల సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుం టామని ఆమె హెచ్చరించారు. పొదలకూరురోడ్డులోని టీబి ఆసుపత్రిని డీఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంకు తరలించేందుకు ఏర్పాట్లుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసిహెచ్ డా॥నిర్మల డీఎస్ఆర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥సుబ్బారావు, ఆర్ఎంఒ ఉషాసుందరి, జూబ్లీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥లలితాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింహపురి కవుల సింహగర్జన



నిరసన వ్రత్తం చేస్తున్న కవులు

నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ సెంటర్‌లో ఆది వారం సింహపురి కవులు సింహగర్జన పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అంబేద్కర్ విగ్ర హం వద్ద తమ కవితలను వినిపించారు. రాష్ట్ర సమై క్యత కోరుతూ పలుకవితలను చదివి వినిపించారు. రాష్ట్రాన్ని ముక్కలు చేయాలనుకుంటే ప్రజల చేతిలో ముక్కలైపోతారని కేంద్ర ప్రభుత్వ పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు, కవులు టి.వి.నరసింహం, గోవిందరాజు సుభద్రాదేవి, చీమకుర్తి వెంకటేశ్వరరావు, సూర్యాషంషుద్దీన్, ఊరుబిండి వెంకటసుబ్రహ్మణ్యం, డాక్టర్ ఈదూరు సుధాకర్, శ్రీనివాసకుమార్, నాగరాజు, ఈతకోట సుబ్బారావు, అవ్వారు శ్రీధరబాబు, మోపూరు పెంచల నరసింహం, కారుమంచి నాగేంద్ర, ఇంద్రగంటి మధుసూదనరావు, గాలి లలిత,వల్లపు రాము పాల్గొన్నారు.

# షార్‌లో ఇంజనీర్లకు శిక్షణ

శ్రీహరికోట షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాలులో ఆగష్టు 26న భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో)లోని వివిధ కేంద్రాలకు చెందిన 50మంది ఇంజనీర్లకు 5రోజుల శిక్షణా కార్యక్రమాన్ని షార్ డైరెక్టర్ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షార్ సీనియర్ శాస్త్రవేత్త వీఆర్ కుట్టి మాట్లాడుతూ మన ఉపగ్రహాలను ఇతర దేశాలలోని అంతరిక్ష కేంద్రాల నుంచి ప్రయోగించే స్థాయి నుంచి మనమే ప్రయోగించే స్థాయికి ఎదిగామ న్నారు. షార్‌లో రెండు ప్రయోగవేదికలను ఏర్పరచుకొని 100ప్రయో గాల మైలురాళ్లను దాటామని పేర్కొన్నారు. నలభైఏళ్లుగా తాను ఇస్రోలో పనిచేసి తొలి ఉపగ్రహమైన ఆర్యభట్ట నుంచి 3వతరం ఉప గ్రహాలైన ఇన్‌శాట్-3ఈ ప్రయోగం వరకూ వివిధ హోదాల్లో పనిచేసి మిక్కిలి అనుభవాన్ని గడించానని అన్నారు. ఇస్రో భవిష్యత్ అంతా భారీప్రయోగాల మీదే దృష్టి సారించిందన్నారు. భావితరాల వారికి అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు మీవంతు కృషిచేయాలని కోరారు. కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పి.విజయసారథి మాట్లాడుతూ 37ఏళ్ల నాసాలో పనిచేసిన ఐన్‌స్టీన్, హెన్రీగాన్స్ సిద్ధాంతాలను మనం ఆచరించాలని అన్నారు.


# పెళ్లి సంబంధాలు

## వధువు కావలెను

1. 1983 జూన్ 19 జననం. ఎత్తు 5'8". చదువు బి.ఇ(కంప్యూటర్స్), ఐ.టి. ప్రొఫెషనల్. కంపెని విబియాం ఇండియా ప్రైలిమిటెడ్, బెంగుళూరు. జీతం నెలకు రూ.1.40,000/-లు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్తివాటా 7కోట్లు. స్వస్థలం నెల్లూరు జిల్లా. ప్రస్తుత నివాసం తిరుపతి.
2. 1980 ఆగష్టు 22 జననం. ఎత్తు 5'8". చదువు యం.బి.బి.యస్., పిజి. 3సం॥. కంటిడాక్టరు. ఆస్తి వాటా 10కోట్లు. ఉన్నత మైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా.
3. 1981 జూన్ 10 జననం. ఎత్తు 5'7 1/2". చదువు యం.బి.బి.యస్(దావన్‌గిరి), కర్నాటక. ప్రస్తుతం 3సం॥ ఇంటర్నల్ మెడిసిన్ రెసిడెన్ట్ - న్యూజెర్సీ, ఆస్తి వాటా 3కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం కర్నూలుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
4. 1988 ఏప్రిల్ 11 జననం. ఎత్తు 5'8''. చదువు బి.టెక్.(ఆర్.యం.కె - చెన్నై). ఉద్యోగం టిసియస్ - చెన్నై. జీతం నెలకు రూ.40.000/-. ఆస్తి విలువ రూ.5కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
5. 1983 ఏప్రిల్ 17 జననం. ఎత్తు 5'9". చదువు బి.ఇ (ఇ.ఇ.ఇ). ఆర్.యం.కె. చెన్నై. ఉద్యోగం సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. టాటామోటార్స్ - టాటా టెక్నాలజీస్ - పూనా. జీతం నెలకు రూ.60.000/-. ఆస్తి విలువ 7కోట్లు. స్వస్థలం ప్రకాశం జిల్లా. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ప్రస్తుత నివాసం విశాఖపట్నం.

## వరుడు కావలెను

6. 1986 మార్చి 22 జననం. ఎత్తు 5'7". చదువు బి.టెక్(కంప్యూటర్స్). హైదరాబాద్. యం.బి.ఎ, శాప్(బ్రైన్ యం.బి.ఎ కాలేజ్, ముంబై). ఉద్యోగం జి.ఇ.(హైదరాబాద్). జీతం నెలకు రూ.1లక్ష. ఆస్తి వాటా 5కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగ కుటుంబం. స్వస్థలం నల్గొండ జిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
7. 1990 జూలై 4 జననం. ఎత్తు 5'3 1/2". చదువు బిటెక్(ఇఇఇ), హైదరాబాద్. ఉన్నతమైన్ రెడ్డి వ్యాపార కుటుంబం. ఆస్తి వాటా 15కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
8. 1989 ఏప్రిల్ 6 జననం. ఎత్తు 5'6". చదువు బిటెక్(ఐటి), హైదరాబాద్, యం.యస్(ఆస్ట్రేలియా). ఉద్యోగం టి.సి.యస్. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ఆస్తి వాటా 3కోట్లు. స్వస్థలం చిత్తూరుజిల్లా.
9. 1990 అక్టోబరు 18 జననం. ఎత్తు 5'5". చదువు బి.ఇ(ఆర్.యం.కె. చెన్నై). ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ఆస్తి విలువ వాటా 50కోట్లు. స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుతనివాసం నెల్లూరుజిల్లా.
10. 1990 అక్టోబరు 10 జననం. ఎత్తు 5'5 1/2". చదువు బి.టెక్(కంప్యూటర్స్), హైదరాబాద్. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ఆస్తి విలువ 10కోట్లు. స్వస్థలం కడపజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి. 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4. C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



# కల్యాణ వైభవం...!



సర్వేపల్లి మాజీఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి బావమరిది మారు వెంకటరమణారెడ్డి - జ్యోతిల కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి - పద్మావతి(తనమాల వెంకటకృష్ణారెడ్డి - సుమతిల కుమార్తె)ల వివాహం ఆగస్టు 24వ తేదీ నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో వైభవంగా జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.



నెల్లూరు గ్రామీణ ఎస్.ఐ వెంకట్రావు - దుర్గల కుమారుడు వెంకట సుచరత్ కుమార్ - రూప (లక్ష్మీవాచ్ కోరె మాలకొండయ్య - సరస్వతిల కుమార్తె)ల పరిణయం ఆగస్టు 21వ తేదీ నెల్లూరులోని సిపిఆర్ కల్యాణ మండపంలో జరిగింది. కొత్త జంటకు 'లాయర్' శుభాశీస్సులు.

## కన్నవారికి.. వున్న ఊరికి... పేరుతెచ్చింది



కాస్ట్‌మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ(సిఎంఏ) ఇంటర్మీడియట్‌లో జాతీయస్థాయి 39వ ర్యాంకును సాధించి కన్నవారికి, ఉన్న ఊరికి పేరుతెచ్చింది ఓ విద్యార్థిని. నెల్లూరురూరల్ పొట్టేపాలెం గ్రామానికి చెందిన పల్లంరెడ్డి సుప్రసాద్‌రెడ్డి, నీరజల కుమార్తె సృజల పట్టుదలతో చదివి ఈ ర్యాంకు సాధించింది. సిఎంఏకు ఎక్కడా కోచింగ్ తీసుకోకుండానే ఇంటివద్దే చదివి ఆమె తన లక్ష్యాన్ని సాధించుకుంది. సృజలకు 'లాయర్' అభినందనలు.

## కొత్త పార్టీల వైపు...

(మొదటిపేజీ తరువాయి)

వందలకోట్ల నిధులు తెచ్చారు. జగన్ గాలివున్నా ఆత్మకూరులో ఆయనకు గెలుపు అవకాశాలు వుండినాయి. విభజన ప్రకటన తర్వాత ఆ ఆశలు గల్లంతయ్యాయి. సీమాంధ్ర జిల్లాల్లో ఇలాంటి సామర్థ్యం వున్న నాయకులు కూడా గెలిచే పరిస్థితి లేకుండా చేసింది కాంగ్రెస్. అందుకే కాంగ్రెస్‌లో వుంటున్న ఎక్కువ శాతంమంది నాయకులు ఇప్పుడు వైకాపా వైపు దృష్టి సారిస్తున్నారు.

## జనం కోసమే...

(మొదటిపేజీ తరువాయి)

కలత చెందారు. అడ్డగోలు విభజనను నిరసిస్తూ ఆయన చంచల్‌గూడ జైలులోనే నిరాహారదీక్షకు కూర్చున్నారు. ఆగష్టు 29వ తేదీకి ఆయన దీక్ష 5రోజులకు చేరింది. ఆరోగ్యం దెబ్బతింటున్నా, శరీరం నీరసిస్తున్నా లెక్కచేయకుండా మొక్కవోని ధైర్యంతో దీక్షను కొనసాగిస్తున్నారు. జనంలో వున్నా, జైలులో వున్నా జగన్ ఆలోచనలు జనం చుట్టూనే వుంటాయనడానికి ఆయన దీక్షే నిదర్శనం.



ఆగష్టు 26న వియానీహోం, విశ్వభారతి అంధుల పాఠశాలలోని చిన్నారుల మధ్య పుట్టినరోజు జరుపుకుంటున్న నెల్లూరుజిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్ళపల్లి అరుణమ్మ మనుమరాలు పందిళ్ళపల్లి కామాక్షి(హనీ).

# దేశంలో ప్రైవేట్‌పాలన

(మొదటిపేజీ తరువాయి)

దేశంలో ప్రజాస్వామ్యపాలన నడవడం లేదు. పూర్తిగా ప్రైవేట్ పాలనే నడుస్తుంది. ప్రైవేట్ వ్యక్తులే ప్రజల జీవితాలను శాసిస్తున్నారు. నాశనం చేస్తున్నారు. ఆస్ట్రేలియాలో ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే అనుమానంతో అక్కడి పోలీసులు ఓ భారతీయ డాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నప్పుడు మన ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఆ రాత్రంతా కంటి మీద కునుకేలేదని చెప్పారు. బాట్లా ఎన్‌కౌంటర్‌లో తీవ్రవాదులు చనిపోయిన దృశ్యాలను చూసి సోనియాగాంధీ కళ్లల్లో కన్నీళ్లు సునామీలా వచ్చాయంట... ఉగ్రవాదులు, ఉగ్రవాదుల సానుభూతిపరుల పట్లే వీళ్లకు ఇంత ప్రేమ వుంటే... ఇక వీరికి ఓట్లేసి గెలిపించిన ప్రజల పట్ల ఇంకెంత ప్రేమ వుండాలి. కాని వీరికి ప్రజల పట్ల ప్రేమ కాదు కదా కనీసం కనికరం కూడా లేదు. నిరంకుశంగా, కర్కశంగా వ్యవహరిస్తున్నారు.

సిడబ్ల్యూసీ భేటీలో తెలంగాణ నిర్ణయం తీసుకున్నాక నెలరోజులుగా సీమాంధ్రలో ఆందోళనలు జరుగుతున్నాయి. పరిపాలన, పనులు, అన్నిరకాల కార్యకలాపాలు స్తంభించిపోయాయి. దాదాపు 5కోట్ల మంది సీమాంధ్రులు బాగా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాదిమంది ప్రజలు ఆందోళనల్లో పాల్గొంటున్నారు. ఒక పెద్ద రాష్ట్రంలో ఇన్ని కోట్లమంది ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రధానమంత్రిగా వున్న వ్యక్తి బాధ్యతాయుతంగా కూడా స్పందించలేదు. కనీసం చిన్నప్రకటన కూడా చేయలేదు. తనను కలిసిన సీమాంధ్ర నేతలకు మీ సమస్యలేవైనా వుంటే ప్రైవేట్(ఆంటోని కమిటీ) కమిటీకి చెప్పుకోమని బోడిసలహా ఇచ్చారు. ఇలాంటి ప్రధాని దేశానికి అవసరమా? ప్రధాని పదవి మీద హక్కులను సోనియాగాంధీకి జి.పి(జనరల్‌పవర్) ఇచ్చేసినట్లున్నారు. నిర్ణయాలు ఆమె తీసుకుంటుంది. అంటే దేశంలో పూర్తిగా ప్రైవేట్ పాలన నడుస్తుంది. భారతదేశాన్ని యూపిఏ ప్రభుత్వం ఏ స్థాయిలో గబ్బు పట్టించాలో ఆ స్థాయికి తీసుకెళ్లింది. కేంద్రంలో అసమర్థ ప్రభుత్వం వల్లే చైనా, పాకిస్థాన్‌లే కాకుండా ఇప్పుడు మయన్మార్ వంటి బుడ్డ దేశం కూడా సరిహద్దుల్లో చొరబాటుకు పాల్పడుతుంది. మన రూపాయికి పాడెకట్టడానికి మన్మోహన్ సర్కార్ సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 68రూపాయలకు చేరింది. వంద రూపాయలకు ఎంతోదూరం లేదనిపిస్తుంది.

ఆంధ్రాలో ఆందోళనలు, వివిధ రాష్ట్రాల్లో వేర్పాటువాదాలు... సరిహద్దుల్లో చొరబాట్లు... మహానగరాలలో మితిమీరిన అత్యాచారాలు.. కేంద్రంలో వెలుగుచూస్తున్న కుంభకోణాలు... ఒకప్పుడు ఆర్థికవేత్తగా హీరో అనిపించుకున్న మన్మోహన్ ఈరోజు వీటన్నింటిని పట్టించుకోని 'జీరో'లా మారాడు. ఇలాంటి ప్రధాని, ఇలాంటి ప్రభుత్వం ఇంకా దేశానికి అవసరమా?

## కాలధర్మం
## చిల్లకూరు దయాకరరెడ్డి



డాక్టర్ సి.యల్‌యస్‌రెడ్డి, డా॥సి.ఆర్.రెడ్డిల తమ్ముడు డాక్టర్ సి.మోహన్‌రెడ్డి, డా॥సి.యం.కె.రెడ్డిల అన్న చిల్లకూరు దయాకరరెడ్డి ఆగష్టు 26వతేదీ అర్థరాత్రి తన 80వ యేట చెన్నైలో కన్నుమూశారు. ఆయన గతకొంతకాలంగా అనారోగ్యంతో వున్నారు. స్వగ్రామం పెనుబల్లి అయినప్పటికీ వ్యాపారరీత్యా కర్నూలు జిల్లాకి తరలిపోయి చాలా సంవత్సరాలు అక్కడ వుండిపోయాడు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డికి దయాకరరెడ్డి సన్నిహితంగా వుండేవాడు. ఎమ్మిగనూరు తాలూకాలోని చిలకలదొన గ్రామ సర్పంచ్‌గా రాజకీయంగా మంచిపేరు సంపాదించుకున్నాడు. కోట్ల విజయభాస్కరరెడ్డితో పాటు బి.వి.మోహన్‌రెడ్డితో కూడా దయాకరరెడ్డి సన్నిహిత సంబంధాలునెరిపేవాడు.

రెండు దశాబ్ధాలక్రితం ఆయన 60వయేట చెన్నైకి తరలివెళ్ళి స్థిరనివాసం ఏర్పరచుకుని అక్కడే వుండిపోయాడు. దయాకరరెడ్డి సోదరులంతా డాక్టర్లేకావడం విశేషం. ఆయన అక్క అనసూయమ్మ మనుబోలు కోడలుకాగా బావ పద్మనాభరెడ్డి జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మెన్‌గా పలుపర్యాయాలు గ్రామ సర్పంచ్‌గా జిల్లా వాసులకు సుపరిచితుడే.

దయాకరరెడ్డికి ఇద్దరు కుమార్తెలు. ఆయన శ్రీమతి సుదర్శనమ్మ ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలు పందిళ్ళపల్లి అరుణమ్మకు స్వయాన సోదరి. సుదర్శనమ్మ గత యేడాదే కన్నుమూశారు.

సోదరుని మరణంతో దుఃఖసాగరంలో వున్న చిల్లకూరు కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలుపుతోంది "లాయర్".

## రవికిరణ్‌కు పదోన్నతి

నెల్లూరుజిల్లా కేంద్ర కారాగార ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రవికిరణ్‌కు సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. 2012 జూలైలో జిల్లా జైలు డిప్యూటీ సూపరింటెండ్‌గా ఆయన వచ్చారు. గత యేడాది సెప్టెంబర్‌లో ఇక్కడ సూపరింటెండెంట్ పదవీ విరమణ చేయడంతో రవికిరణ్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఎట్టకేలకు ఆయనకు సూపరింటెండెంట్‌గా పదోన్నతి వచ్చింది.

## నివాళి



అనురాగం ఆత్మీయతలకు ప్రతిరూపం
మా మనసులో కొలువైన ప్రేమస్వరూపం

**శ్రీ సి.దయాకర్‌రెడ్డి**

తేది 26.08.13 సోమవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్రాత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ...

| మరదలు - తమ్ముడు | కొడుకు - కోడలు |
| --- | --- |
| పందిళ్లపల్లి అరుణమ్మ - పట్టాభిరామిరెడ్డి | పందిళ్లపల్లి హేమంత్‌రెడ్డి - సింధు |
| కూతురు - అల్లుడు | మనుమరాలు |
| నిరూప - చెర్లో కోటారెడ్డి | కామాక్షి (హనీ) |

PDF Compressor Free Version



# గూడూరు డివిజన్ వార్తలు

## టిడిపి ఆధ్వర్యంలో మోటర్‌సైకిల్ ర్యాలీ



బల్లి ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

సమైక్యాంధ్రకు మద్దతుగా టీడిపి మాజీమంత్రి కోడెల శివప్రసాద్‌రావు, ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్‌రావు పట్టణంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆదిశంకర కూడలి ప్రాంతం వద్ద జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేమూరు విజయమోహన్‌రెడ్డి, బిల్లు వెంచురామయ్య, రమేష్, కిరణ్‌కుమార్, ధర్మయ్య పాల్గొన్నారు. గ్రామరెవెన్యూ సహాయక ఉద్యోగులు రిలేదీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం అధ్వానం

### భయాందోళనలో ప్రజలు

గూడూరు పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారైంది. రోడ్లపై చెత్తా చెదారాలు పేరుకుపోయి దుర్గంధం వెద జల్లుతుంది. పారిశుద్ధ్య కార్మికులు పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దోమలు పందులు స్వైరవిహారం చేస్తు న్నాయి. ఓవైపు జిల్లాలో డెంగీ కేసులు నమోదవుతుండడంతో పట్టణ ప్రజల్లో భయాందోళన వ్యక్తమవుతోంది. పూడిక, వ్యర్థాలు తొలగించకపోవడంతో మురుగు స్తంభించి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అటు దోమల నివారణకు ఫాగింగ్ వేయా ల్సిన పురపాలక సంఘ అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టడంలేదు.

అధికారులు స్పందించి పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలని గూడూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## జగన్‌దీక్షకు మద్దతుగా....

# దీక్ష చేపట్టిన విజయకుమార్



దీక్ష శిబిరంలో వైఎస్ఆర్‌సిపి నాయకుడు బత్తిని విజయకుమార్

రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ కుటుంబం పనిచేస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకుడు బత్తిని విజయకుమార్ అన్నారు. ఆస్పత్రి రోడ్డులోని పాత మోతీమహల్ సెంటర్‌లో రిలే దీక్షచేపట్టిన ఆయన మాట్లాడుతూ ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా ఆమున్నామంటూ వారి పక్షాన వైఎస్ కుటుంబం ఉద్యమిస్తోందన్నారు. ఈయన వెంట ప్రభాకర్‌రాజు, మల్లికార్జునరెడ్డి, రహంతుల్లా, అఫ్సర్ కరీముల్లా, శ్రీహర్ష తదితరులు ఉన్నారు.

# అమరణదీక్షకు దిగిన బాలచెన్నయ్య



దీక్షాశిబిరంలో డాక్టర్ బాలచెన్నయ్య

రాష్ట్ర ప్రజలందరికీ సమన్యాయం జరగడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ బాలచెన్నయ్య అన్నారు. జగన్‌దీక్షకు మద్దతుగా సోమవారం జాతీయ రహదారిపై పోటుపాలెం కూడలి వద్ద అమరణదీక్ష చేపట్టారు. బాలచెన్నయ్య మాట్లాడుతూ వైఎస్ విజయమ్మ సమరదీక్షను పోలీసులు దౌర్జన్యంగా భగ్నం చేశారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకోసం జగన్ జైల్లోనే దీక్షచేపట్టాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకిరెడ్డి భాస్కరరెడ్డి, మహిళా నాయకులు చంద్రికారెడ్డి, తనూజారెడ్డి, కరుణామయి కళాశాల విద్యార్థినులు, సుధాకరరెడ్డి, ఎస్.వెంకటరత్నం, తాళ్ళూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా స్వార్థం కోసమే విభజన

### ఎల్లసిరి గోపాల్‌రెడ్డి వెల్లడి



దీక్షశిబిరంలో మాట్లాడుతున్న ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, పాశం సునీల్‌కుమార్.

సమైక్యాంధ్రకు మద్దతుగా చంచెల గూడ జైలులో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అమరణదీక్షకు సంఘీభావంగా సోమవారం గూడూరులో రిలేదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర నిర్వాహక కమిటీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే రాజకీయ స్వార్థంతోనే సోనియాగాంధీ రాష్ట్ర విభ జనకు పూనుకొన్నారని అన్నారు. సోనియా గాంధీ ఎవరితోనూ సంప్రదింపులు జరప కుండానే ఏకపక్షంగా తెలంగాణ ప్రకటిం చారన్నారు. జగన్ ప్రభంజనాన్ని తట్టుకో లేక తెలంగాణ ప్రకటించిన సోనియా టీఆర్ఎస్‌ను తమ పార్టీలో విలీనం చేసు కొనే ఎత్తుగడ వేసిందన్నారు. జైలులో జగన్ చేపట్టిన దీక్షకు అందరూ మద్దతుగా నిలవాలని పాశం సునీల్‌కుమార్ కోరారు.

కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నాసిన నాగులు, ఎంబేటి చంద్రయ్య, పిండి రాజ్యలక్ష్మి, గురవయ్య, పరచూరి సుబ్ర హ్మణ్యం, ప్రకాష్‌లతో పాటు గూడూరు రాజేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఉద్యమజోరు

- సమైక్యాంధ్ర ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తాం
- అన్ని సంఘాలదీ, అన్ని వర్గాలదీ, అందరు ఉద్యోగులదీ, అన్ని వృత్తులవారిదీ సమైక్యఉద్యమ బాటే!

సమైక్యాంధ్రను సాధించుకునే వరకు ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులన్నారు. గూడూరు పట్టణంలో ఆదివారం రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌లో రిలేదీక్షలను రెవెన్యూ అధికారులు కొనసాగించారు. వారు మోకాళ్లపై కూర్చుని తమ నిరసన వ్యక్తంచేశారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో భాగంగా ఏపీయూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ యూనియన్ల నాయకులు ఆదివారం భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం గూడూరు జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో భిక్షాటన చేసి తమ వినూత్న నిరసనను వ్యక్తంచేశారు. ఆర్టీసీ కార్మికులు కళ్లకుగంతులు కట్టుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఎస్‌బీట్యూస్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచే విషయంలో రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిని వెంటనే విడనాడాలని యూటీఎస్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్ 1938సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సమై క్యాంధ్రకు మద్దతుగా సుమారు 300 మందికి పైగా ఉపాధ్యాయులు ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తంచేశారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన నిరసన సభలో గూడూరు కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ తాను సమైక్యవాదినేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయ కులు కేజిఆర్.రెడ్డి, మస్తానయ్య, జక్కంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నీలం రాజారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు కె.మునిగిరిష్, బాబురెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దీక్షాశిబిరం వద్దకు చేరుకున్నారు. సమైక్యాంధ్ర ఉద్యమం ప్రారంభమై 25రోజులు గడచిన తర్వాత ఈరోజు ఈయనకు, కాంగ్రెస్ నాయకులకు సమైక్యాంధ్ర ఉద్యమం గుర్తొచ్చిందా అని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబం ప్రజలకోసమే ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తిని విజయకుమార్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో పలుప్రాంతాల్లో తిరుగుతూ బత్తిని విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఆ తరువాత దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.



గూడూరులో ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ



భిక్షాటన చేస్తూ వినూత్న నిరసన వ్యక్తంచేస్తున్న జర్నలిస్టులు



రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న పనబాక కృష్ణయ్య

PDF Compressor Free Version



ప్రజలకు ఆరోగ్య సమాచార వేదిక

# వైద్యనారాయణం



ప్రజలందరికీ వైద్య, ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే తలంపుతో నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్ వారు రూపొందించిన 'వైద్య నారాయణం' మాసపత్రికను బుధవారం నెల్లూరు, నారాయణ వైద్యకళాశాలలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఈ ప్రయత్నాన్ని అభినందించారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ పత్రిక ఎంతగానో దోహదపడుతుందన్నారు. వైద్యసమాచారాన్ని ప్రజలకు ముందుగా చేరవేయడం ద్వారా వారిని రోగాల బారిన పడకుండా కాపాడవచ్చునన్నారు. నెల్లూరుజిల్లాలోనే కాకుండా చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు కూడా నారాయణ ఆసుపత్రి వైద్యసేవలందిస్తుండడం పట్ల ప్రశంసించారు. నెల్లూరు ప్రభుత్వాసుపత్రి డిసిహెచ్ఎస్ డాక్టర్ నిర్మల మాట్లాడుతూ ఒక ఆసుపత్రి యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక మాసపత్రికనే ప్రారంభించడం రాష్ట్రంలో ఇదే ప్రథమంగా పేర్కొన్నారు. నారాయణ ఆసుపత్రి ఏజిఎం సి. హెచ్.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పత్రికను అన్ని పంచాయితీ కార్యాలయాలు, గ్రంథాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రులకు ఉచితంగా పంపుతామన్నారు. ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయడమే ఈ పత్రికను రూపొందించడంలో ముఖ్య ఉద్దేశమన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, మెడికల్ కో-ఆర్డినేటర్ విజయకుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వీరనాగిరెడ్డి, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆసుపత్రి గత సిఇఓ పట్టాభిరామిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు ఇవిఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరుకు సరికొత్త శోభ ప్లానెట్9



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, భానుశ్రీ, చాట్ల నరసింహారావు, ఇందుపూరు శ్రీనివాసులరెడ్డి, కోట గురుబ్రహ్మం, దాసరి రవికుమార్‌రెడ్డి, యిమ్మడిశెట్టి సురేష్‌కుమార్, వై.వెంకటేశ్వర్లు, ఆర్కిటెక్ట్ రాజేష్.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నెల్లూరు నగరానికి 'ప్లానెట్9' విల్లాస్ వెంచర్ మరింత శోభ తెస్తుందని నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి చెప్పారు. పినాకిని ఇన్‌ఫ్రా అధినేతలు వై.వెంకటేశ్వర్లు, యిమ్మడిశెట్టి సురేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నెల్లూరులోని జొన్నవాడ నాలుగులైన్లరోడ్డు పక్కన నవబాల దుర్గాదేవి ఆలయ సమీపంలో నిర్మిస్తున్న ప్లానెట్9 విల్లాస్ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం జిపిఆర్ గ్రాండ్ కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివేకా మాట్లాడుతూ నెల్లూరునగర పరిధిలో అత్యంత తక్కువ ధరకు అన్ని వసతులతో అందమైన ఇళ్లు నిర్మించి ఇస్తుండడం అభినందనీయమన్నారు. నివాసానికి అత్యంత యోగ్యమైన ప్రాంతంలో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటుందని చెప్పారు. నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరానికి ఇలాంటి ప్రాజెక్టుల అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రతిఒక్కరికీ భద్రత అవసరమని, గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులతోనే ప్రజలకు అది లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీమేయర్ శ్రీమతి ఎన్.భానుశ్రీ, డీసీసీ ఇన్‌ఛార్జ్ అధ్యక్షులు చాట్ల నరసింహారావు, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త ఇందు పూరు శ్రీనివాసులురెడ్డి, ఆర్‌కెఆర్‌జ బిల్డర్స్ అధినేత ఆర్.రామకృష్ణారెడ్డి, అభయ షెల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత దాసరి రవికుమార్‌రెడ్డి, ఆర్కిటెక్ట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కృష్ణాష్టమి



వేణుగోపాలస్వామి దేవస్థానంలో చిన్నికృష్ణులతో నెల్లూరు పెద్దకృష్ణుడు

కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా నెల్లూరు నగరంలోని కృష్ణమందిరాలు హరేకృష్ణ....హరేకృష్ణ... కృష్ణకృష్ణ హరే హరే అంటూ మార్మోగాయి. కొండాయపాళెంరోడ్డులో ఉన్న ఇస్కాన్ మందిరంలో మందిరం అధ్యక్షుడు సుఖదేవస్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున గోవర్ధన గిరిధారికి మంగళహారతులు సమర్పించారు. బాలకృష్ణుని ఉత్సవమూర్తులను ఉయ్యాల్లో వేసి ఊంజల్‌సేవను నేత్రపర్వంగా నిర్వహించారు. వెండికొమ్ములతో గోమాతలను అలంకరించి భక్తిశ్రద్ధలతో గోపూజను జరిపారు. అనంతరం బలరామకృష్ణులు, సుభద్రాదేవి మూలవర్లను విశేషపుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. జిల్లా కలెక్టర్ శ్రీకాంత్ హాజరై మురళీకృష్ణునికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి సావనీర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఇటీవల నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. దాతలను సత్కరించారు. అర్ధరాత్రి వరకు వివిధ రకాల సుగంధద్రవ్యాలతో శ్రీకృష్ణుల వారికి ప్రత్యేకాభిషేకాలను నిర్వహించారు. అనంతరం 108రకాల వంటకాలను స్వామి వారికి నివేదించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి భక్తులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

నగరంలోని మూలాపేటలో వేంచేసియున్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి సందర్భంగా వేదపండితులు సంపత్ స్వామి ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహించారు. మూలవర్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు జగన్నాథుడుగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 11రకాల సుగంధ ద్రవ్యాలతో శ్రీస్వామివారికి ప్రత్యేక తిరుమంజనసేవ జరిపారు. ఆలయకమిటీ ఛైర్మన్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. మాజీమేయర్ భానుశ్రీ, ఆలయ మేనేజర్ కృష్ణ, ధర్మకర్తలు, పురప్రముఖులు పాల్గొన్నారు. బాలాజీనగర్ సాయి దర్బార్‌లో కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. సామూహిక లక్ష తులసీపూజ నిర్వహించారు. భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామపారాయణాన్ని పఠించారు. రాత్రి షిరిడి సంప్రదాయంలో ఉట్టి మహోత్సవం జరిగింది. మందిర అధ్యక్షుడు మధుసాయి నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

బాలాజీనగర్‌లోని ఇట్టీబిట్టీ స్కూల్‌లో అధినేత శ్రీమతి శశి రాజేందర్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులచే కృష్ణుడు, గోపికలుగా వేషాలు ధరించి ఉట్టి కొట్టడం జరిగింది.



కృష్ణుడు గోపికల వేషధారణలో ఇట్టీ బిట్టీ స్కూల్ చిన్నారులు

## పత్తి సీతారాంకి



# ఇండియన్ అచీవర్స్ అవార్డు

యువకుడు, ఉత్సాహవంతుడు పత్తి సీతారాం తాత పేరును నిలబెడ్తున్నాడు. తమ తాత పత్తి నరసింహులు పేరుతో ఏర్పాటుచేసిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదవారి విద్య, వైద్యం కోసం అందించిన సేవలను గుర్తించిన "లాల్‌బహదూర్‌శాస్త్రి ఫౌండేషన్" వారు సీతారాంను ఆగష్టు 23వ తేదీన ఢిల్లీలోని ఇండియన్ హాబిటెట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో "ఇండియన్ అచీవర్స్ ఫోరమ్ అవార్డు"తో సత్కరించింది. కేంద్ర కార్మిక మరియు ఉద్యోగ విభాగాల సహాయమంత్రి శ్రీ సురేష్‌తో పాటు ఒలింపిక్ పతక విజేత 'ఖేల్‌రత్న' అవార్డుగ్రహీత సుశీల్‌కుమార్‌లతో పాటు లాల్‌బహదూర్‌శాస్త్రి మనువడు సునీల్‌శాస్త్రిలు సంయుక్తంగా ఈ అవార్డును సీతారాంకు అందజేశారు.

చిన్న వయస్సులో జాతీయ స్థాయిలో గుర్తింపును పొంది తండ్రి రవీంద్రబాబు, తాత నరశింహులుశెట్టిల ప్రతిష్ఠను పెంచుతున్న సీతారాంకు 'లాయర్' అభినందనలు.






Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**.